జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :156 పేజీలు 8 వెల : 5 శనివారం 11 ఏప్రిల్ 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ Tv చానెల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489



## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ



న్యూఢిల్లీ: తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు.

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు

వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి



2లో..

## మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

అప్పుడు మూడు రాజధానులని ఎందుకు అన్నారు

ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుకైనా పేర్చారా

ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు

పులివెందులకు అవి గొడ్డలి పేరు పెట్టాలి

అమ్మ విజయమ్మకు బొత్స బహిరంగ క్షమాపణలు చెప్పాలి

మీడియా ముందు జగన్‌ను ఏకి పారేసిన వైఎస్ షర్మిల

మావిగన్‌కు తక్కువ ఖర్చు అయితే.. మూడు రాజధానులు ఎందుకన్నారు? జగన్ ఐదేళ్లు నిద్రపోయారా? మావిగన్ మీద మా వైఖరి అడుగుతున్నారు. ఎవరైనా జోక్ వింటే బిగ్గరగా నవ్వుతారు.. మా నవ్వే 'మావిగన్' మీదున్న అర్థం. అమరావతిపై కాంగ్రెస్ వైఖరి ఇప్పటికే స్పష్టంగా చెప్పాం.



2లో..



# పరాకాష్టకు చేరిన వైసిపి రాజకీయం

## కేబినేట్ ఎజెండా ముందే లీక్

2లో..

కీలక అంశాలు సైతం ముందే వెల్లడి

గతంలో ఇలా జరిగితే ఎన్టీఆర్ కేబినెట్ రద్దు చేశారు

సమాచారం లీక్ అయితే అందుకు మంత్రులదే బాధ్యత

కేబినెట్ భేటీలో సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్

జలధార తదితర పథకాలపై ప్రచారం కల్పించాలని ఆదేశం

గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు.

## రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం

క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో మూడు సంస్థల ఏర్పాటు

విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు

విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపు

సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్‌ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాలు

కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



2లో..

మొత్తం రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనున్నాయి. అదేవిధంగా, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా మూడు సంస్థల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇక జోనల్ వ్యవస్థకు సంబంధించి కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. రాష్ట్ర పరిపాలనలో సమతుల్యత కోసం తీసుకునే చర్యలపై అధికారులు వివరాలు సమర్పించారు.



జిల్లాకు సాగునీటి వసతి కల్పించడమే లక్ష్యం

వంశధారతో సమస్యలను తీర్చే ప్రయత్నం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

## శ్రీకాకుళం సాగునీటిని గాలికి వదిలేసిన వైసిపి

ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు

జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం

ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం

మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు.

2లో..



2లో..

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో

గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా

కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు

రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం

జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది

మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

# పరాకాష్టకు చేరిన వైసిపి రాజకీయం



అమరావతి: సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దాదాపు 3 గంటలకు పైగా సాగింది. ఈ సమావేశంలో.. అమరావతికి ఆమోదంపై కేంద్రానికి, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు.. కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. అయితే, ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం చంద్రబాబు.. కీలక సమాచారం లీక్ అవుతున్న అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండాతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు ముందుగానే బయటకు ఎలా వస్తున్నాయంటూ మంత్రులను ప్రశ్నించారు. ఇకపై క్యాబినెట్ సమావేశానికి ముందే ఎజెండా లీకైతే సంబంధిత మంత్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తెలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా సీఎం మంత్రులకు పలు సూచనలు చేశారు. 'జలధార' పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పాస్‌బుక్స్ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, సంబంధిత మంత్రులు నెలకు కనీసం నాలుగు సార్లు ప్రాంతాల వారీగా పర్యటించాలని ఆదేశించారు. 'సూర్య ఘర్' పథకంపై మరింత దృష్టి పెట్టాలని, వచ్చే ఏడాదితో ముగియనున్న లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రులకు నిర్దేశిరచారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. ఇక, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఏపీ కేబినెట్‌లో లీకుల అంశంపై సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. కేబినెట్ సమావేశం ప్రారంభమైనా అజెండా మాత్రం మంత్రులకు రాలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అజెండా ముందే వస్తే స్టడీ చేసుకుని కేబినెట్‌కు వచ్చే వీలు ఉండేదన్నారు. దీంతో వివిధ శాఖల కార్యదర్శుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలు రాను రాను మరింత ఉపయోగపడాల్సింది పోయి క్లిష్టంగా మారుతున్నాయంటూ అధికారుల తీరను ముఖ్యమంత్రి తప్పుబట్టారు. కార్యదర్శులు గతంలో స్జబెక్టుల్లో భాగస్వాములవుతూ చర్చల్లో ఏ సందేహం వచ్చినా పూర్తిగా నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇప్పుడా పరిస్థితి లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రమోట్ చేయాలని సీఎం ఆదేశించారు. 10 ఎకరాలు తక్కువ కాకుండా నిబంధనలు పెట్టి నాణ్యత పెంచుతూ ఎక్కువ సంఖ్యలో డీమ్డ్ యూనివర్సిటీలను అందుబాటు లోకి తీసుకురావాలన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో తక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయని సీఎం తెలిపారు. జలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను మంత్రులు ఓనర్ షిప్ తీసుకోవాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రతి మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి నాలుగు కార్యక్రమాల్లో అయినా పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ఎమ్మెల్యేలూ ఇదే అనుసరించాలన్నారు. జలధారకు ఉపాధి హామీ నిధులు అనుసంధానం అయ్యేలా పనులు చేపట్టాలని సీఎం నిర్దేశిరచారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ కింద వీలైనన్ని ఎక్కువ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ ఉండాలన్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

### క్రిమినల్స్ ఇలానే రాజకీయంచేస్తారు
### మంత్రులతో సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎవరిని లేపుతారు.. ఇటువంటి క్రిమినల్స్ చేసే బెదిరింపులకు ఎవరూ భయపడరని సీఎం చంద్రబాబు అన్నారు. వైసిపి క్రిమలన్ రాజకీయాలతో జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సూచించారు. వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఏబీ కేబినెట్‌లో చర్చ జరిగింది. మంత్రి నిమ్మల రామానాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'కొత్త పలుకు కాదు... ఇక పలుకే ఉండదు' అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు రామానాయుడు కేబినెట్‌కు తెలియజేశారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. క్రిమినల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో నూ ఫర్మ్‌గా డీల్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. బెదిరించి భయపెడదామని అనుకుంటున్నారని మండిపడ్డారు. ఇటువంటి రాజకీయాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించాలని, అన్ని విషయాలను ప్రజలకు తెలియజేయాలని మంత్రులకు సీఎం సూచించారు. 'క్రిమినల్స్ ఇలానే రాజకీయాలు చేస్తారు. వాళ్ల ఆటలు సాగనివ్వకూడదు. ప్రజలకు నిజాలు తెలియచేస్తే సరిపోతుంది. డైవర్షన్ పాలిటిక్స్‌కు వాళ్లు అలవాటు పడ్డారు' అంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు.

# రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం



అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో దాదాపు 3 గంటలకు పైగా కేబినెట్ భేటీ కొనసాగగా.. ముఖ్యంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి మంత్రి మండలి ధన్యవాదాలు తెలియజేసింది. ఈ సమావేశంలో 16వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించిన పలు పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనున్నాయి. అదేవిధంగా, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా మూడు సంస్థల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇక జోనల్ వ్యవస్థకు సంబంధించి కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. రాష్ట్ర పరిపాలనలో సమతుల్యత కోసం తీసుకునే చర్యలపై అధికారులు వివరాలు సమర్పించారు. పలు పరిశ్రమలు, సంస్థలకు భూ కేటాయింపుల విషయంలో కూడా కేబినెట్ అనుమతులు ఇచ్చింది. మొత్తం 60కి పైగా ఎజెండా అంశాలను పరిశీలించిన కేబినెట్, వాటిలో ముఖ్యమైన వాటికి ఆమోదం తెలిపింది. మొత్తానికి, ఈ కేబినెట్ సమావేశం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే పలు నిర్ణయాలతో ముగిసిందని అధికారులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ సౌకర్యం రానుంది. సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్‌ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు.

ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు.

ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం

# శ్రీకాకుళం సాగునీటిని గాలికి వదిలేసిన వైసిపి



శ్రీకాకుళం:ఐదేళ్ల వైసీపీ పాలనలో శ్రీకాకుళంలో సాగునీటి వ్యవస్థను గాలికి వదిలేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు. శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ఆధారితమని, జిల్లా ప్రజలకు సాగునీటి భద్రత కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వంశధార నీటిని సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేయాలని పూనుకున్నట్లు ఆయన చెప్పారు. 2010లో వంశధార ట్రైబ్యునల్ ఏర్పాటు అయ్యిందని.. అప్పటి నుంచి నేరడి బ్యారేజ్ విషయంలో ఒడిశాతో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు ఆయన చెప్పారు.

2024లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేరడి బ్యారేజ్ సమస్యపై దృష్టి పెట్టామని ఈ సందర్భంగా రామ్మోహన్ చెప్పుకొచ్చారు. ఒడిశాలోనూ బీజేపీ ప్రభుత్వం రావటంతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. వంశధార ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్ తెచ్చుకున్నామని.. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమైందని తెలిపారు. దీనిపై వైసీపీ నేతలు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అయినా తన మొదటి ప్రాధాన్యత జిల్లా అభివృద్ధికే అని రామ్మోహన్ స్పష్టం చేశారు. త్వరలో నేరడి బ్యారేజ్ పనులు ప్రారంభమవుతాయని.. రైల్వే జోన్ సాధించుకోవటం మరో విజయమంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఉద్దానం ప్రాంతంలోని ఏడు రైల్వేస్టేషన్లను కొత్త రైల్వే జోన్‌లో పెట్టించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. తిరుపతి వెళ్లే భక్తుల కోసం హంసఫర్ ఎక్స్‌ప్రెస్ ఇకపై శ్రీకాకుళం నుంచి బయలుదేరుతుందంటూ ఆయన గుడ్ న్యూస్ చెప్పారు. పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామని.. పొందూరు ఖాదీకి జియో ట్యాగ్ సాధించామనీ వెల్లడించారు. కేంద్రం నుంచి జిల్లాకు అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూస్తున్నానని రామ్మోహన్ పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ ఆగ్రహించారు. ప్రజల కోసం పని చేసే నేతలైతే కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేసిన పనులను అభినందించాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మక ఘట్టమని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అమరావతి బిల్లుకు కాంగ్రెస్ కూడా మద్దతు ఇచ్చిందని.. జగన్ పార్టీ మాత్రం బిల్లు సందర్భంగా పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసిందని మండిపడ్డారు. అమరావతి చట్టబద్ధత కోసం సీఎం చంద్రబాబు నాయుడు చాలా కృషి చేశారని చెప్పుకొచ్చారు. రాజధానిగా అమరావతికి రాష్ట్ర ప్రజలు ఎన్నికల ద్వారా సంపూర్ణ మద్దతు ఇచ్చారని చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు రాజధానిపై జగన్ మూడు ముక్కలాట ఆడారని.. ఇప్పుడూ అదే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. అమరావతి పూర్తయితే చంద్రబాబు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్న భయం వైసీపీదని ఆరోపించారు. జాతీయస్థాయిలో చంద్రబాబుది ఓ ప్రత్యేక గుర్తింపని కొనియాడారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనేది వైసీపీ అజెండా అయితే.. చంద్రబాబుది అభివృద్ధి అజెండా అని పేర్కొన్నారు. ప్రజలు ఛీ కొట్టినా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని.. చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయమంటూ నిప్పులు చెరిగారు. విశాఖ రాజధాని పేరుతో వైసీపీ నేతలు భూదందా చేశారని ఆరోపించారు రామ్మోహన్ నాయుడు. త్వరలో భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పూర్తవుతాయని.. కేంద్రం సహకారంతో రాష్ట్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఒక పక్క అభివృద్ధి జరుగుతుంటే మరో పక్క వైసీపీ నేతలు గుంట నక్క రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆగ్రహించారు.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై
# కాంగ్రెస్ ఫోకస్


న్యూఢిల్లీ:జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు.

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

విశాఖపట్నం: ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది.

విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైల ఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది.భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది.అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది.ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది.భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేందప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు



విజయవాడ: ఏపీ రాజధాని అమరావతికి జగన్ పేరుతో 'మావిగన్' సరే.. పులివెందులకు అవినాశ్ పేరుతో ' అవి గొడ్డలి' అని పెట్టాల్సిందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎద్దేవా చేశారు. జగన్ పేరులో గన్ ఉందని, అవినాశ్ పేరులో వినాశనం ఉందన్నారు. 'ఎంతసేపూ నరకాలి.. చంపాలి.. నాశనం చేయాలి' ఇదే వైకాపా సిద్ధాంతమని మండిపడ్డారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువేనన్నారు. మావిగన్.. ఎంతసేపూ గన్‌లు, గొడ్డళ్లేనా? ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చారు. ఇప్పుడు అమరావతి వద్దట.. మావిగన్ పెడతారట. పులివెందుల పేరు బదులు 'అవి గొడ్డలి' అని పెట్టండి. మావిగన్ అద్భుత ఆలోచనైతే.. ఐదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేదు. మావిగన్‌కు తక్కువ ఖర్చు అయితే.. మూడు రాజధానులు ఎందుకన్నారు? జగన్ ఐదేళు నిద్రపోయారా? మావిగన్ మీద మా వైఖరి అడుగుతున్నారు. ఎవరైనా జోక్ వింటే బిగ్గరగా నవ్వుతారు.. మా నవ్వే 'మావిగన్' మీదున్న అర్థం. అమరావతిపై కాంగ్రెస్ వైఖరి ఇప్పటికే స్పష్టంగా చెప్పాం. పార్లమెంట్‌లోనూ మద్దతిచ్చాం. అమరావతి కట్టడం కేంద్రం బాధ్యత అని చెప్పాం. విభజన హామీలు నెరవేర్చాలని చెప్పాం. అమరావతికి పూర్తి మద్దతిస్తున్నాం. నన్ను కూటమికి దత్తపుత్రిక అంటున్నారు. పచ్చకామెర్లు వచ్చినవాడికి లోకమంతా పచ్చగా ఉంటుందట. జగన్ మాత్రం భాజపాకి దత్తపుత్రుడు. ఆయన మోదీతో అక్రమ పొత్తు పెట్టుకున్నారు. వీళ్లు అలా చేశారు కాబట్టి.. అందరూ అలాగే ఉంటారనుకోవడం పొరపాటు. మేం వైఎస్సార్ ఐడియాలజీకి నిజమైన వారసులం. వైఎస్సార్ పేరు వాడుకునే హక్కు ఎవరికీ లేదు. ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. తన కన్నతల్లి వైఎస్ విజయమ్మకు శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గతంలో నిండు అసెంబ్లీలో తన తల్లి వైఎస్ విజయమ్మను బొత్స సత్యనారాయణ అవమానించారని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని నాడు చులకన చేసి మాట్లాడి.. విజయమ్మను నిండు సభలో ఆయన కంటతడి పెట్టించారని చెప్పారు. ఆ తర్వాత విజయమ్మ ఇంటికి వచ్చి చాలా బాధపడ్డారని వైఎస్ షర్మిల గుర్తు చేసుకున్నారు. అమ్మను ఇంతగా బాధపెట్టిన బొత్స సత్యనారాయణకు ఇలా జరగాల్సిందేనని పేర్కొన్నారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువే అని అన్నారు. శుక్రవారం అనంతపురంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని కోరుతూ సీపీఐ పాదయాత్ర చేపట్టింది. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ పాదయాత్రలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పాల్గొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతో ఏనాడూ అక్రమ పొత్తు పెట్టుకునే పరిస్థితి తమకు లేదని కుండ బద్దలు కొట్టారు. తమది కాంగ్రెస్ పార్టీ అని.. ఇది వైఎస్ఆర్ లెగసీతో ఉన్న పార్టీ అని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఐడియాలజీతోపాటు ఆయన లెగసీని తాము మోస్తున్నామన్నారు. మీలాగ మత పిచ్చి బీజేపీకి మద్దతు ఇస్తున్న వాళ్లం తాము కాదని చెప్పారు. వైఎస్ఆర్ ఐడియాలజీకి నిజమైన వారసులం తామేనని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# హుస్నాబాద్ ఇండస్ట్రియల్ పార్క్ లో భూమిని కోల్పోతున్న బాధితులకు

**ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని: జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు**

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయం లోని మీటింగ్ హాల్ లో టిజీఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ లో వలన భూమి కోల్పోతున్న అక్కన్న పేట మండలం చౌటపల్లి, జనగామ, తోటపల్లి గ్రామాల రైతులతో భూ సేకరణ ప్రక్రియ గురించి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
హుస్నాబాద్ నియోజకవర్గంలో అక్కన్న పేట మండలంలో చౌటపల్లి, జనగాం, తోటపల్లి గ్రామాల్లో దాదాపు 124 ఎకరాలు భూమి టిజీఐఐసి కి అందించి ఇండస్ట్రియల్ పార్క్ గా అభివృద్ధి చేసి ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపనతో ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి లభిస్తుందని ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి అందరూ సహకారం అవసరం అని తెలిపారు. మీప్రజావసరాల కోసం భూమిని త్యాగం చేస్తున్న మీకు ప్రభుత్వ తరపున దక్కాల్సిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని భూమిని త్వరగా అందించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోద యోగ్యమైన పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## పోలీస్ శాఖలో రూ.1.40 కోట్ల జీతాల కుంభకోణం: బట్టబయలు ఒక పోలీసు ఉద్యోగి పై కేసు నమోదు


**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్న భారీ కుంభకోణాన్ని అధికారులు వెలికితీశారు. సుమారు రూ.1,40,18,308 మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచారణలో తేలింది.గతంలో పే-సెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఎంప్లాయీ ఐడీలను ఉపయోగించి, ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చారు. నిందితుడు ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, తన వ్యక్తిగత మొబైల్ నంబర్లను అనుసంధానించడం ద్వారా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వ జీతాల సొమ్మును అక్రమంగా పొందారు.అక్రమంగా వచ్చిన సొమ్ముతో పర్సనల్ లోన్లు పొందడమే కాకుండా, నగదును వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు బాధ్యుడైన పోలీసుఉద్యోగిపై కరీంనగర్ ×-టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు తెలిపారు. ఇంకా ఎవరెవరికి ఈ ఘటనతో సంబంధాలు ఉన్నాయని అంతర్గత విచారణ జరుపుతున్నామని, పూర్తి విచారణ జరిపి బాధ్యులైన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు

# డ్రంకెన్ డ్రైవ్ చేశారని పోలీసులు వాహనాన్ని సీజ్ చేయకూడదు: హైకోర్టు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




మద్యం తాగి వాహనం నడిపినంత మాత్రాన ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకునే లేదా సీజ్ చేసే అధికారం పోలీసులకు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. వాహనదారుడు మత్తులో ఉంటే, అతడి బంధువులకు లేదా స్నేహితులకు సమాచారం అందించి వాహనాన్ని అప్పగించాలని సూచించింది. ఒకవేళ ఎవరూ లేకపోతే మాత్రమే తగిన జాగ్రత్తలతో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించాలని పేర్కొంది.

# ప్రపంచం ఓడిపోయింది భారత్ చరిత్ర సృష్టించింది 700 ఏళ్ల ఇంధన రహస్యం:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ఇప్పుడు భారత్ చేతుల్లో ప్రపంచమంతా ఇంధనం కోసం వెతుకుతుంటే, తన సొంత మట్టిలోని ఇసుక రేణువుల్లో బంగారాన్ని-థోరియం దాచుకున్న దేశం భారత్.140 కోట్ల జనాభా అవసరాలకు బొగ్గు, పెట్రోల్ సరిపోవని గుర్తించిన భారత్, ఆకాశంలోని సూర్యుడి కంటే ప్రకాశవంతమైన కల కన్నది.అభివృద్ధి చెందిన దేశాలు యురేనియం కోసం పరుగులు తీస్తుంటే, భారత్ తన సముద్ర తీరాల్లోని థోరియం నిల్వలను చూసి చిరునవ్వు చిందించింది.. ప్రపంచ థోరియం నిల్వల్లో 25 శాతం కలిగి ఉన్న భారత్, రాబోయే 700 ఏళ్ల ఇంధన భద్రతను అక్కడే దాచి ఉంచింది అని..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.
థోరియం ఉన్నంత మాత్రాన సరిపోదు, దానిని మండించడానికి ఒక 'నిప్పుకణిక' కావాలి. అణు విజ్ఞాన దిగ్గజం హోమీ జహంగీర్ భాభా 1950లో రూపొందించిన మూడు అంచెల ప్రణాళిక కేవలం కాగితం కాదు, అది ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే భారత బ్లూప్రింట్. మొదటి దశలో సహజ యురేనియం వాడి, దాని ద్వారా 'ప్లుటోనియం' అనే మంత్రం లాంటి ఇంధనాన్ని భారత్ వేరుచేసింది. ఇది విత్తనాన్ని నాటి వటవృక్షాన్ని పెంచడం వంటి అద్భుత విద్య..పాశ్చాత్య దేశాలు భారత్‌ను చూసి నవ్వాయి.ఈ ప్రమాదకరమైన సాంకేతికత మీకు అబ్బదు అని తీర్పునిచ్చాయి. కానీ 2025 ఏప్రిల్ 7న కల్పక్కంలోని 'ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్' క్రిటికాలిటీ సాధించడంతో ప్రపంచం నిశ్శబ్దమైపోయింది. తాను వాడే ఇంధనం కంటే ఎక్కువ ఇంధనాన్ని తనే తయారు చేసుకునే ఈ రియాక్టర్ శాస్త్ర ప్రపంచంలో ఒక అద్భుతం. అమెరికా, జపాన్, ఫ్రాన్స్ వంటి దేశాలు కోట్లు ఖర్చు చేసి విఫలమై వెనక్కి తగ్గిన చోట భారత్ విజయకేతనం ఎగురవేసింది.
ఈ ప్రయాణం చాలా ప్రమాదకరమైనది. రియాక్టర్‌ను చల్లబరచడానికి వాడే ద్రవ సోడియం గాలికి తగిలితే మండుతుంది, నీటికి తగిలితే పేలుతుంది. రష్యా రియాక్టర్లలో కూడా లీకేజీలు జరిగినప్పుడు భారత శాస్త్రవేత్తలు వెరవలేదు.22 ఏళ్ల కఠిన శ్రమ, 900 మిలియన్ డాలర్ల పెట్టుబడి నేడు భారత్‌ను ప్రపంచ అగ్రస్థానంలో నిలబెట్టాయి.
రెండో దశ విజయవంతం కావడంతో భారత్ వద్ద ఇప్పుడు 'యురేనియం-233' అనే ఇంధనం ఉంది. థోరియం నుండి ఈ ఇంధనాన్ని తయారు చేయడంతో భారత్ మూడో దశ ప్రారంభమవుతుంది. ఇది కేవలం ప్రాజెక్ట్ కాదు, ఇంధన రంగంలో భారత్ సాధించిన 'పూర్ణ స్వరాజ్'. ఇకపై యురేనియం కోసం విదేశాల ముందు చేయి చాచాల్సిన అవసరం లేదు. మన మట్టిలోని థోరియంతోనే మన ఇళ్లు వెలుగుతాయి.
1966లో కన్నుమూసిన హోమీ భాభా కల 2026లో సాకారమైంది. థోరియం చక్రం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తుకు కాలుష్యం లేదు, కొరత లేదు. ఐఎస్ఆర్ఓ అంతరిక్షంలో సాధించినట్లే, అణుశక్తి రంగంలో కూడా భారత సత్తాను ప్రపంచం అంగీకరించింది భారత అణు సింహం మేల్కొంది ఇక 700 ఏళ్లు భారత్ ప్రపంచాన్ని నడిపిస్తుంది..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# ఏపీ--ఏఐఎంఎస్ యాప్ రైతులకు ఎంతో ప్రయోజకరం...ఏవో సురేష్ బాబు

**ఒక్క యాప్ ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు.**

**ప్రతి ఒక్క రైతు ఈ యాప్ ను స్మార్ట్ ఫోన్ నందు ఇన్స్టాల్ చేసుకోవాలి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ--ఏఐఎంఎస్ యాప్ రైతులకు ఎంతో ప్రయోజకరమని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.సరైన సమయంలో సమాచారం అందించి రైతులను చైతన్య పరచడానికే రాష్ట్ర ప్రభుత్వం ఏపీ-- ఏఐఎంఎస్ యాప్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ--ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు పంటల యాజమాన్యం గురించి,తెగుళ్ళ నివారణ గురించి,ప్రభుత్వ పథకాల గురించి, వ్యవసాయ శాఖ అధికారుల సమాచారం గురించి ఈ యాప్ తెలియజేస్తుందని,ఏఐ సలహాలను కూడా తెలియజేస్తుందని ఆయన వివరించారు.వాయిస్ సపోర్టుతో వ్యక్తిగత సలహాలు,ఉబర్ తరహా సర్వీసులైన ట్రాక్టర్,హార్వెస్టర్లు మరియు డ్రోన్లను యాప్ లోని బుక్ చేసుకోవచ్చు ఆయన తెలియజేశారు.అదేవిధంగా ఈ యాప్ ద్వారా వాతావరణ పరిస్థితులను,పంట ధాన్యాల మార్కెట్ స్థితిగతులను,పంటలకు సోగిన తెగులు నివారణ సూచనలను,ప్రభుత్వం అందించే యంత్రాలు



వివరాలను ఈ యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని ఆయన తెలియజేశారు.రైతులకు సంబంధించిన సమస్యలను కూడా ఈ యాప్ ద్వారానే వ్యవసాయ శాఖ అధికారులు పరిష్కార మార్గం తెలియజేస్తారని ఆయన తెలియజేశారు.అదేవిధంగా రైతు విశిష్ట సంఖ్య పెండింగ్ గల రైతులు ఆర్ఎస్కే లను సంప్రదించి విశిష్ట సంఖ్యను పొందాలని,విశిష్ట సంఖ్యలేని రైతులకు ప్రభుత్వం నుంచి అందే ఏ పథకాలు వర్తించవని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సరస్వతి,లక్ష్మీ నారాయణ,వివిఏ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఎంపీఈఓ ప్రవంతి మరియు రైతులకు తదితరులు

# పంచాయతీ కార్మికులకు, ఐటిడిఏ అంబులెన్స్ డ్రైవర్స్ కు కనీస వేతనాలివ్వాలి కార్మికచట్టాలు అమలు చేయాలి. - ఏఐటియుసి అల్లూరి జిల్లా సమితి డిమాండ్

**ఉదయం న్యూస్ అల్లూరి**




సీతారామ జిల్లా పాడేరు:జిల్లా కేంద్రం లో ఐటీడీఏ వద్ద ఏఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో కార్మికుల కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐటిడిఎ అంబులెన్స్ డ్రైవర్స్ మరియు పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ధర్నా నిర్వహించటం జరిగింది.ధర్నా అనంతరం స్పందన లో కలెక్టర్ గారికి వినతి అందచేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు అమర్,జల్లి రాజుబాబు లు పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో గ్రామపంచాయతీ అండ్ స్వచ్ఛభారత్ వర్కర్స్
అల్లూరి జిల్లాలో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల చాలా తీవ్రవైనమని అల్లూరి జిల్లా అన్ని మండలాల్లో ఉన్న గ్రామ పంచాయితీలలో అనేక సంవత్సరాల నుండి పారిశుద్ధ్యం.ఎలక్ట్రిసిటీ. వాటర్ సప్లై మరియు డ్రైవర్లుగా స్వచ్ఛభారత్ కార్మికులుగా పనిచేస్తున్న వారి బ్రతుకులలో మాత్రం మార్పు లేదని వారికి కనీసం కార్మిక చట్టాలు ఈ.ఎస్.ఐ., పీ.ఎఫ్. ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు కావటం లేదని, శ్రమకు మించి పనిచేస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని కరోనా లాంటి విపత్కారమైన సమయం లో సైతం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కుటుంబం సభ్యులను విడిచిపెట్టి రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రజలు ఆరోగ్యం మా ఆరోగ్యం అని సేవ చేసినా సరే కనీసం కనికరం చూపటం లేదని మా జీతాలయిన పెంచిన దాఖాలు లేవని,
వివిధ పంచాయతీలలో కార్మికుల జీతాలు అధికారులు దయా దక్షిణాలపై ఆధారపడి ఎప్పుడో ఇస్తే అప్పుడు అది కూడా ఎంత ఇస్తే ఎంత తీసుకోవాల్సినటువంటి పరిస్థితి ఉన్నదని,పని చేస్తున్న అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు కనీసం మాపై మానవత్వం చూపటం కొరవైందని ,అత్యంత దుర్మార్గం స్వచ్ఛభారత్ కార్మికులు క్లాప్ మిత్ర వారికి నెలలుతరబడి జీతాలు రాక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని అనేక ఇబ్బందులు పడుతున్నామని,పని భారం పెరిగిందని జీతాలు జీతాలు పెంచమని అడిగితే ఇష్టమైతే ఉండండి కష్టమైతే మానేయండి కిందిస్థాయి అధికారుల తేల్చి చెపుతున్నారని,ఇదే వృత్తిని నమ్ముకుని బతుకుతున్న మా కుటుంబాలు తీవ్ర మానసిక క్షోభ కు గురవుతున్నామని ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వీధులు, కాల్వలు శుభ్రం చేయడమే. కాకుండా అనేక రకాల పనులకు మమ్మల్ని ఉపయోగిస్తున్నా మా కార్మికులకు జీతాలు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వాడుకోవాలని తర్వాత సర్దుబాటు చేస్తామని గతంలో కలెక్టర్ ఆఫీసు నుండి ఉత్తర్వులు జారీ చేసినా, అధికారులు అమలు చేయలేదు.గత రాష్ట్ర ప్రభుత్వం 6000 రూపాయలు నుండి పదివేల రూపాయలు జీతం పెంచుతూ 680 జీ.వో.ను విడుదల చేసినప్పటికి నేటి వరకు అమలుకు నోచుకోలేదు. కార్మిక చట్టాలు అమలు చేయవలసిన జిల్లా అధికార యంత్రాంగం గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులు కష్టాలు కనబడకపోవడం కనీసం రెండు జతలు బట్టలు చెప్పులు. గ్లౌజులు కార్మికులకు ఇవ్వకపోవడం వల్ల తరచూ అనారోగ్యం పాలై అనేకమంది మృతి చెందినటువంటి సందర్భం కూడా మన జిల్లాలో ఉన్నదనీ అన్నారు.
మా డిమాండ్స్ అయిన పంచాయితీ కార్మికులు ప్రభుత్వం జీవో 680 ను అమలుపరచి పదివేల జీతం ఇవ్వాలనీ, డి.పి.ఓ. ద్వారా కాని ఎం.పి.డి.వో. ద్వారా కాని గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని అన్నారు.ప్రమాదం ద్వారా లేదా సహజ మరణం పొందిన కార్మికులకు మట్టి ఖర్చులు యిచ్చి వారి కుటుంబం లో ఒక్కరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని మేజర్ పంచాయితీ లో పనిచేస్తున్న కార్మికులు కార్మిక చట్టాలు అములు చేసి రాఖీ, జూ× సౌకర్యం కల్పించాలని అన్నారు.అలానే జిల్లా పారిశుధ్య కార్మికుల యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ పంచాయతీలో జరుగుతున్న టెండర్లకు కార్మికులకు అవకాశం కల్పించాలని పంచాయతీల్లో పెరుగుతున్న జనాభా గ్రామాలు ప్రాతిపదికన కార్మికులను నియమించాలని, కార్మికులకు మాస్కులు, గౌజులు, శానిటైజర్లు , బూట్లు తో పాటు నూనెలు, బట్టలు, సబ్బులు, పప్పు దినుసులు యివ్వాలని డిమాండ్ చేశారు.అలానే ప్రభుత్వమే పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా జీతాలు ఇవ్వాలిని.

# వై.ఎస్.జగన్ ను దెబ్బతీసేందుకు చంద్రబాబు వదిలిన విషపుబాణం షర్మిలమ్మ.

**మాట తప్పని, మడమతిప్పని వై.ఎస్. జగన్ ముమ్మాటికీ వైయస్సార్ ఆశమాలకు వారసుడు.**

**వైయస్ జగన్ పై అక్కస్సు తో మదమెక్కిన మంత్రి అచ్చెన్నాయుడు విషం కక్కాడు.**

**సంతకాలతో జగన్ కు సంబందమే లేదని నిగ్గుతేల్చినా అచ్చెన్నాయుడు పాతపాటే.**

**వై.ఎస్. మరణం వెనుక జగన్ హస్తం ఉంటె నాటి కేంద్రప్రభుత్వం చర్యలెందుకు తీసుకోలేదు.**

**ఎపిసీసీ చీఫ్ షర్మిలమ్మ... మంత్రి అచ్చెన్నాయుడు పై రెడ్యశీ ధ్వజం**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

వైఎస్ఆర్సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని దెబ్బ తీసేందు కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కూటమి నేతలు వదిలన విషపు బాణం ఏపీ సీసీ చీఫ్ షర్మిలమ్మ అని... 'మావిగన్'కు మద్దతు పెరుగుతుండంతో దానిని దారి మళ్లించేశీదుకు ఎప్పటి లాగే షర్మిలమ్మ రంగంలోకి దిగిందని ఆమె మాటలకు విలువ లేదని, ఉన్నత రాజకీయ విలువలకు షర్మిలమ్మ కళంకమని వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యశీ వెంకట సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు.కడప నగరంలోని వైయస్సార్ సిపీ జిల్లా ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఉదయం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ మాటతప్పని, మడమతిప్పని, తాను ఓడినా సరే అమలు చేయలేని వాగ్దానాలను చేయనన్న దీరుడు వైఎస్. జగన్ తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి డా॥వై.ఎస్.రాజ శేఖర్ రెడ్డి ఆశయాలకు,ఆదర్శాలకు ముమ్మాటికీ వారసుడేనని.... జగన్ వారసుడు కాదని షర్మిలమ్మ మాట్లాడడం సిగ్గు



చేటని, నీతిమాలిన చర్య అని ఆయన విరుచుకపడ్డారు. రాజధాని అభివృద్ధికి వై.ఎస్. జగన్ వదిలిన పాశు పతాస్త్రం, అభివృద్ధికి తారక మంత్రం 'మావిగన్' అని దానిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంశలు వస్తుంటె షర్మిలమ్మ జగన్ మావిగన్ జోకర్ అంటూ జగన్ కు వస్తున్న ప్రశంశలను పక్కదారి పట్టించడం నీచ రాజకీయానికి పరాకాష్ట అని ఆయన ఎద్దేవా చేశారు.పార్లమెంట్ లో విభజన హామీలపై కూటమికి చెందిన పార్లమెంట్ -సభ్యులు నోరు మెదపకపోయినా, చంద్రబాబు సర్కార్ చెప్పిన హామీలను అమలు పర్చక పోయ్యి నా చిత్తశుద్ధి లేక షర్మిలమ్మ కూటమి ప్రభుత్వానికి అద్దె మైకుగా మారి నోరుమెదపలేదని ఇది షర్మిలమ్మ కుమ్మక్కు రాజకియాలకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. తన తండ్రి డా॥ వైఎస్సార్ జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసిన టి.డి.పి తో షర్మిలమ్మ అంట కాగుతూ జగన్ పై విమర్శలు చేయడం "మొగుణ్ణి కొట్టి మొగసా ఎక్కినట్లు", " దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని" ఆయన నిశితంగా విమర్శించారు, వై.ఎస్.రాజ శేఖర్ రెడ్డి మరణానంతరం వై.ఎస్. జగన్ ముఖ్యమంత్రి కావాలంటూ జరిగిన సంతకాల సేకరణలో జగన్ ప్రమేయమేలేదని, అసలు ఆ విషయమే జగన్ కు అసలే తెలియనేలేదని, ఆ సంతకాలు జగన్ కు తెలియకుండా తామే సేకరించామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఏపీసిసి మాజీచీఫ్ రఘువీరారెడ్డి లాంటి సీనియర్లంతా ముకుమ్మడిగా నిగ్గుతేల్చినా జగన్ పై అక్కసుతో మదమెక్కిన మంత్రి అచ్చెన్నాయుడు నిసిగ్గుగా మాట్లాడుతున్నారంటూ ఆయన మండిపడ్డారు. వై.ఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉంటె నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉందని అలాశీటప్పుడు జగన్ పై కేసు ఎందుకు నమోదు చేయలేదో ? జైలుకు ఎందుకు పంపలేదో? రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు కు రెడ్యశీ సవాల్ విసికారు. జగన్ బాబాయ్ వైఎస్. వివేకనందరెడ్డి హత్యలో
వై.ఎస్. జగన్ ప్రమేయమేలేదని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్టు నిగ్గుతేల్చినా రాజకియ లబ్ది కోసం వివేకా హత్యపై పదేపదే అరిగి పోయిన
గ్రామ్ ఫోన్ రికార్డు లా మాట్లాడడం అచ్చెన్నాయుడు దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట అని ఆయన తేల్చి చెప్పారు. ఇప్పటికైనా మంత్రి అచ్చెన్నాయుడు, ఎపిసీసీ చీఫ్ షర్మిలమ్మ లు వైఎస్ జగన్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేకుంటె తగిన సమయంలో రాష్ట్ర ప్రజానీకం గుణపాఠం చెబుతారని రెడ్యశీ తీవ్రంగా హెచ్చరించారు.వివేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి బి.సి సెల్ విభాగం జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ ,వైయస్సార్ సీపీ నేత ,గోటూరు ఎంపీటీసీ సోమల రామకృష్ణా రెడ్డి లు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# సచివాలయ సేవల్లో వేగం--పారదర్శకత పెరగాలి

**రాయచోటి, ఏప్రిల్ 10: (ఉదయం ప్రతినిధి)**

సచివాలయ సేవలో వేగం అందుకు అనుగుణంగా పారదర్శకత పెరగాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం
అన్నమయ్య జిల్లా పెద్దమండెం మండలం కోటకాడపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సచివాలయంలో ఏయే శాఖల కార్యదర్శిలు ఉన్నారు, సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, వినతులు--ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సమయానికి విధులకు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ విధానం ఖచ్చితంగా అమలు చేస్తే సేవలలో పారదర్శకత, బాధ్యత మరింత పెరుగుతాయన్నారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కరించి, సచివాలయ సేవలు సులభంగా, వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థుల సమస్యలపై ప్రతి సిబ్బంది బాధ్యతతో స్పందించాలని తెలిపారు. భూ రికార్డులు, ల్యాండ్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, వాటిని సక్రమంగా



నవీకరించాలని అధికారులకు సూచించారు. భూ వివరాలు స్పష్టంగా ఉంటే వివాదాలు తగ్గి ప్రజలకు సేవలు సులభంగా అందుతాయని పేర్కొన్నారు.
సచివాలయంలోని అన్ని శాఖల వివరాలను డిజిటల్ విధానంలో నవీకరించడంతో పాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన పెంచి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రత అంశంపై అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి రోడ్డు భద్రత అంశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఏ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయి, లైటింగ్, సూచిక బోర్డులు, కూడలల్లో లైటింగ్ సౌకర్యం ఉందా లేదా, హైవేకు కనెక్టివిటీ రహదారిలలో మరియు మలుపులలో రోడ్డు కిరువైపులా చెట్ల పొదలు పెరిగిన అంశాలు తదితరాలను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా దాదాపు 40 ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయని అధికారులు కలెక్టర్కు వివరించారు. ముఖ్యమైన కూడళ్లలో, మలుపుల వద్ద, స్పీడ్ బ్రేకర్లు ఉన్న ప్రాంతంలో సూచిక బోర్డులు, తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. హైవే కనెక్టివిటీ గ్రామీణ రోడ్ల కిరువైపులా చెట్లపొదలు తొలగించాలన్నారు. ఇందుకు సంబంధించి రవాణా, పంచాయతీ, విద్యుత్తు, పోలీసు, ఇతర సంబంధిత శాఖలన్నీ సమన్వయంగా కృషిచేసి ప్రమాదాల రహితంగా రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 9966508744అనే నెంబర్ నుండి పెన్షన్ దారులకు బెదిరింపులు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

అందరు సిబ్బందికి, పై తెలిపిన సెల్ నెంబర్ ద్వారా, పై పేరుతో పెన్షనర్లకు జిల్లాలోని వివిధ ప్రాంతాల disabled పెన్షనర్లకు ఫోన్ చేసి వారి ుఆఖఎశ్రీవుస తీఝుంంవంంఎవత్ లో తక్కువ శాతం వచ్చినదని, వారి పెన్షన్ తొలగించబడునని, కావున, వారి పెన్షన్ కొనసాగించుటకు డబ్బులు ఫోన్ పే చేయమని లేనిచో పెన్షన్ తొలగించబడునని ఫోన్ చేస్తున్నాడని తెలుపుతున్నారు. కావున, సిబ్బంది అందరు పై నెంబర్ నుండి ఫోన్ వచ్చిన వెంటనే లేదా ఏదేని ఫోన్ నంబర్ నుండి అయినా కానీ, పెన్షన్ల గురించి డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయవలసినదిగా కోరడమైనది.

## పందులను అరికట్టడంలో అధికారుల నిర్లక్ష్యం:

**- సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్**

**బ్రహ్మంగారి మఠం. ఉదయం ప్రతినిధి**




బ్రహ్మంగారిమఠంలో పందులను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం వారు స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో పందుల బెడద తీవ్రంగా ఉందని నిత్యం భక్తులకు అసౌకర్యం కలుగుతుందని అనేక సార్లు అధికారులకు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీని కారణంగా శుక్రవారం ఉదయం స్థానిక బాలికల హైస్కూల్ లో పందులు విద్యార్థులపై దాడి చేయడం జరిగిందని వారు తెలిపారు. సమయానికి ఉపాధ్యాయులు స్పందిండం వల్ల పెద్ద ప్రమాదమే తప్పిందని వారు అన్నారు. పందులను అరికట్టాలని బయటకు తరలించాలని పలుమార్లు అధికారులకు తెలిపిన, ఆందోళన చేసినప్పటికీ పందులను బయటకు తరలించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు తెలిపారు. పందుల యజమానులతో అధికారులు కుమ్మక్కై విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ పందులను వదలడం వల్ల భక్తులకు, ప్రజలకు, విద్యార్థులకు సమస్యగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందులన్నింటినీ అరికట్టి బయటకు తరలించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి బ్రహ్మంగారిమఠంలో భక్తులకు అసౌకర్యం కలిగించకుండా ఇప్పటికైనా అధికారుల స్పందించి పందులను నివారించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవింద్, హరి లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: అర్రైవ్ అలైవ్ పై సీపీ గౌష్ ఆలం సమీక్ష

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

రాష్ట్రవ్యాప్త ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు
?ఏప్రిల్ 13 నుండి 18 వరకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు.
?కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్రైవ్-అలైవ్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ అమలుపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సీపీ వెల్లడించారు.
?వారం రోజుల కార్యాచరణ ముఖ్యాంశాలు:
?సమీక్షా సమావేశంలో సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ. వారం రోజుల పాటు రోజుకో ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.
ప్రధానాంశాలు:
?మొదటిరోజు 13న సోమవారంనాడు
గ్రామ స్థాయి కమిటీలు: ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం.
?14 న మంగళవారంనాడు రెండవరోజు ప్రమాణ స్వీకారం: వాహనదారులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమాలు చేపట్టడం.
15న బుధవారంనాడు మూడవరోజు బ్లాక్ స్పాట్స్




గుర్తింపు: ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గుర్తించి, అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్ మరియు రోడ్ మార్కింగ్స్‌ను పునరుద్ధరించడం.
16నగురువారంనాడు నాల్గవరోజు ?విద్యార్థులకు అవగాహన: పాఠశాలల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవడేలా విద్యార్థులకు అవగాహన కల్పించడం. ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతను వివరించడం.
17న శుక్రవారంనాడు ఐదవరోజు గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత: ప్రమాదం జరిగిన మొదటి గంట గోల్డెన్ అవర్ లో బాధితులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, సహాయంపై ప్రజలకు వివరించడం.
18న శనివారంనాడు ఆరవరోజు నో ఫైన్ డే: వారంలో ఒక రోజు ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానాలు విధించకుండా, కేవలం కౌన్సెలింగ్ ద్వారా వాహనదారుల్లో మార్పు తీసుకురావడం.
?ప్రజల సహకారం అనివార్యం:
?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. నిబంధనల పట్ల నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుంది. అర్రైవ్-అలైవ్ లక్ష్యం నెరవేరాలంటే డ్రైవర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలి అని పిలుపునిచ్చారు.
?సురక్షిత ప్రయాణం: సుఖమయ జీవనం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

## పట్టణంలో తాగునీటి చలివేంద్రాల ప్రారంభం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి గారు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు.వీవర్స్ కాలనీ పెద్ద పార్క్ సమీపంలో మరియు గాంధీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి చలివేంద్రాలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎండ తీవ్రత కారణంగా ప్రజలు దాహార్తి మరియు డీహైడ్రేషన్ సమస్యలకు గురికాకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు తరచూ నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, టీడీపీ పట్టణ కమిటీ సభ్యులు, వార్డ్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోహెడ ఎస్సై అభిలాష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన

**సురక్షనేత్ర..ఉద్యోగమిత్ర**

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ మన ఊరు మన పోలీస్ అవగాహన సదస్సులో కోహెడ మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులతో ముఖ్య అతిధులుగా విచ్చేసి సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సిఐ శ్రీనివాస్
ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎసిపి సదానందం మాట్లాడుతూ. కోహెడ మండలం ఆదర్శ మండలం గా నిలవాలని మన గ్రామం మనఆస్థి అనే విదంగా అలోచించి అందుకు గ్రామనికి ప్రథమ పౌరుడు పౌరురాలైనా మీరే ఆదర్శమని మీరు మీతొటి మీమీ గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లను, గ్రామ పెద్దలను వివిధ సంఘాల నాయకులను, పారిశ్రమిక నేతలను, యువకులను కలుపుకొని అందరి సహకారంతో గ్రామాలల్లో దొంగతనలు జరగకుండా గంజాయి బాబులను అరికట్టేవిదంగా గ్రామాలల్లో అసాంఘిక కార్యక్రమాలు నివారించేందుకు ప్రతి గ్రామంలో కనీసం 10 సిసి కెమెరాలు మేజర్ గ్రామ





పంచాయితిలో 30 కెమెరాలు ఏర్పాటు చేసే విదంగా ముందుకు రావాలని..అలాగే ఉద్యోగ మిత్ర లో భాగంగా ఇప్పటికే 200 అప్లికిషన్లు నమోదు కావడం చదువుకున్న యువత నిరుద్యోగులు అడ్డాదారి పట్టకుండా, గ్రామ సర్పంచులు చదువుకున్న వారికీ ఉద్యోగ మిత్ర అవగాహనా కల్పించాలని కోరారు.
అనంతరం కోహెడ గ్రామంలో సిసి కెమెరాలు పెట్టాలి. అందుకు మీ సహాయ సహకారాలు కావాలని మంచి మనసుతో కోహెడ ఎస్ఐ అభిలాష్ కోహెడ గ్రామంలో ఉన్న వివిధ సంఘులు, గ్రామ పెద్దలతో మంగళవారం జరిగిన సమావేశంలో కోరగా స్పందించిన వివిధ సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు..ఎసిపి, సిఐ, ఎసై సుమక్షంలో వర్తక వాణిజ్య సంఘం యూనియన్ సభ్యులు 50,000=00 వేలు, మెడికల్ అండ్ డాక్టర్స్ యూనియన్ సభ్యులు 60,000=00 వేలు, పర్టీలజర్స్ యూనియన్
సభ్యులు 50,000=00 వేలు ట్రాక్టర్ యూనియన్ మరియు అర్వెస్టర్స్ మరియు జేసిబి యూనియన్ సభ్యులు 50,000=00 వేల రూపాయలు కోహెడ సర్పంచ్ బందెలసుజాత-బాల కిషన్, మాజీ సర్పంచ్, దొమ్మాట జగన్ రెడ్డి, ఉప సర్పంచ్ కందాల వెంకటేష్, వార్డ్ మెంబర్లు గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు గార్ల సమక్షములో అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది, కోహెడ మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డుమెంబర్లు, గ్రామాల పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో ఈ సమావేశంలో ఎండౌమెంట్స్ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఏఈ, ఈఓ మరియు సిబ్బందితో కలిసి దేవాలయాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా గోపురాల నిర్మాణం, పెయింటింగ్, కంపౌండ్ వాల్, కళ్యాణ మండపాలు మరియు ఇతర సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.నందవరం మండలం గురుజాల రామలింగేశ్వర స్వామి ఆలయం, గోనేగండ్ల మండలం చింతలముని స్వామి ఆలయం, ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల చెన్నకేశవ స్వామి ఆలయం, అలాగే ఎమ్మిగనూరు పట్టణంలోని రామస్వామి ఆలయం, పాత ఆంజనేయ స్వామి ఆలయం మరియు శ్రీ నీలకంతేశ్వర స్వామి ఆలయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.
దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని పేర్కొంటూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు.ఈ సమావేశంలో ఎండౌమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్, ఏఈ, ఈఓ, సిబ్బంది, ఆలయ పూజారులు మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## హిందువులందరం శనివారం ఎక్కడ ఉన్నా గుడికి వెళదాం అని నిర్ణయించుకున్నారు 16 మంది వ్యక్తులు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

ప్రియమైన అందరికీ,
శనివారం రోజు మేము సుమారు 16 మంది స్నేహితులు కలిసి ఆలయంలో కలుద్దామని నిర్ణయించుకున్నాం.
ఎలా క్రైస్తవులు ఆదివారం చర్చికి వెళ్తారో, అలాగే ముస్లింలు శుక్రవారం మసీదుకు వెళ్తారు. అదే విధంగా మనమూ ప్రతి శనివారం ఆలయానికి వెళ్లే అలవాటు చేసుకుందాం.
మనము ఎప్పుడూ ఫిర్యాదు చేస్తుంటాము --- హిందువులు హిందువుల కోసం నిలబడరని.
అయితే, మనమే ఒక నియమం చేసుకుందాం --- వారానికి కనీసం ఒకసారి అయినా ఒకరికొకరం కలుద్దాం.
ఈరోజు ఖాళీగా ఉన్న మన ఆలయాలను శక్తి మరియు ఐక్యత కేంద్రాలుగా మార్చుకుందాం.
ప్రతి శనివారం సాయంత్రం 7:00 నుంచి 7:30 వరకు మీరు ఎక్కడ ఉన్నా అక్కడి దగ్గరలోని ఆలయానికి చేరుకోండి.
ఇది హారతి సమయం.
ఇంట్లో ఉంటే ? ఇంటి దగ్గరలోని ఆలయానికి
దుకాణంలో ఉంటే ? దుకాణం దగ్గరలోని ఆలయానికి
ఆఫీసులో ఉంటే ? ఆఫీస్ దగ్గరలోని ఏదైనా ఆలయానికి
శనివారం 7:00 నుంచి 7:30 వరకు ఆలయానికి తప్పకుండా వెళ్లండి.
ఒక్కసారి ఊహించండి --- భారతదేశంలో లక్షలాది ఆలయాలు ఉన్నాయి.
ప్రతి ఆలయంలో 50 నుంచి 100 మంది కలిసి,
శంఖనాదం, గంటనాదం, హారతి ధ్వని ఒకేసారి వినిపిస్తే,
ప్రతి శనివారం సాయంత్రం 7 గంటలకు మొత్తం భారత్ భక్తి నాదంతో మార్మోగుతుంది.
7:30 వరకు ఈ నాదం కొనసాగితే,
దాని ప్రభావం ప్రపంచమంతా వ్యాపిస్తుంది --- అది దీర్ఘకాలికంగా ఉంటుంది.
నన్ను నమ్మండి ---
ఈరోజు ఉన్న సమస్యలన్నీ కర్పూరంలా కరిగిపోతాయి,
హిందువులు ఇంత పెద్ద సంఖ్యలో, ప్రతి వారం ఆలయానికి రావడం ప్రారంభిస్తే.
అప్పుడు ఎవరూ హిందువులను ఎగతాళి చేసే ధైర్యం చేయరు.
సాధ్యమైతే భార్య మరియు పిల్లలను కూడా తీసుకెళ్లండి.
ఈ విధంగా ప్రతి శనివారం ఆలయానికి వెళ్లడం వల్ల,
చుట్టుపక్కల వారు మిమ్మల్ని గుర్తిస్తారు,
సంబంధాలు పెరుగుతాయి, సమాజం ఐక్యతతో బలపడుతుంది.
ఈ సందేశం మీకు నచ్చితే,
దయచేసి అన్ని గ్రూపుల్లో షేర్ చేయండి.
ఈరోజే ఒక సంకల్పం తీసుకోండి ---
ప్రతి శనివారం సాయంత్రం 7:00 నుంచి 7:30 వరకు
మనం తప్పకుండా ఆలయానికి వెళ్దాం,
మన కోసం మాత్రమే కాదు,
మన సమాజం, మన కుటుంబం మరియు మన భద్రత కోసం.
గుర్తుంచుకోండి ---
ఇది ఇప్పుడు చాలా అవసరం.
మనము దీనిని నిర్లక్ష్యం చేస్తే,
ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.
ఎంత త్వరగా మనం ప్రారంభిస్తామో,
అంత త్వరగా మనం ఐక్యతలో బలపడతాం.
సంప్రదాయమని హిందువులందరూ పాటించాలని మేధావుల అభిప్రాయం.

# కీర్తనను కిరాతకంగా హత్య చేసిన ఆవుల వెంకటేష్ కు ఉరి శిక్ష పడేలా చేయాలి.

**ఇది ఆటవిక పైశాచిక చర్య. ఎస్పీ కి వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం విజ్ఞప్తి.**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న అభం, శుభం తెలియని ఖాజీపేట అగ్రహారం విద్యార్థి కీర్తనను అతి కిరాతంగా హత్య చేసిన ఆవుల వెంకటేష్ ను కఠినంగా శిక్షించేందుకు ఎస్.పి షల్కే నచికేత్ విశ్వనాథ్ చర్యలు తీసికోవాలని వైయస్సార్ సీపీ కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. తన కుమార్తె ఎంతో ఉన్నత స్థాయికి రావాలని కీర్తన తల్లిదండ్రులు కళలు కని,కష్టంచి చదివిస్తే అర్ధంతరంగా కీర్తన జీవితాన్ని ముగించే విధంగా హత్య చేయడం ఆటవిక, పైశాచిక చర్య అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇలాంటి విషయాల్లో కఠిన చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితులు ఇలా దిగజారాయని ఆయన ఆందోళన చెందారు.దోషి ఆవుల వెంకటేష్ కు ఉరిశిక్ష పడేలా కఠిన సెక్షన్లు వేసి... బెయిల్ రాకుండా చేసే విధంగా ఎస్పీ ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కీర్తన హత్యను తాను జీర్ణించుకోలేకపోతున్నానని రెడ్యశీ ఆవేదన వ్యక్తపరిచారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# లక్ష్యాలను అధిగమించి పాలసీల సేకరణ...

**ఆళ్లగడ్డ భీమా కార్యాలయంలో సంబరాలు**

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ ఎల్ఐసి సాటిలైట్ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం లక్ష్యాలను అధిగమించి బీమా పాలసీలను సేకరించిన అభివృద్ధి అధికారులు, జూ×ూ, ఏజెంట్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాబ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కడప డివిజనల్ ఆఫీసు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి 7 పిల్లర్లలో 8% అదనంగా లక్ష్యాలను చేరుకోవడం జరిగిందని అలాగే చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ( జూ×ూ) బడ్జెట్ కూడా 100 కి 110 శాతం పూర్తయింది అన్నారు. ఇందుకు గాను కృషిచేసిన ప్రతి ఒక్కరిని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పరిపాలన అధికారులు కరణం మురళీధర్ రావు, శివరాజు నాయక్ , కర్నూలు క్లియా డిప్యూటీ మేనేజర్ శ్రీదేవి, ఏజెంట్లు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులో రైతులు పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ మేనేజర్ కే.జలజ కుమారి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ సంబంధించిన రైతులందరూ నిర్ణీత గడువు లోపల పంట అప్పులకు వడ్డీలు మాత్రమే చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ మేనేజర్ కే.జలజ కుమారి శుక్రవారం రోజున తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుగ్గలి రైతులు ఏప్రిల్ 15 నుండి 24 తేదీ, మామిళ్ళకుంట రైతులు ఏప్రిల్ 27 నుండి మే 2వ తేదీ,గిరిగెట్ల రైతులు మే 4 నుండి మే 11వ తేదీ,అమీనాబాద్ రైతులు మే 12 నుండి మే 15వ తేదీ, చెన్నంపల్లి రైతులు మే 16 నుండి మే 22 తేదీ,రామలింగయ్యపల్లి రైతులు మే 25 నుండి జూన్ 2వ తేదీ,కే.పీ గుడిసెలు రైతులు జూన్ 3 నుండి జూన్ 6వ తేదీ,డి.సీ కొండ రైతులు జూన్ 8 నుండి జూన్ 11వ తేదీ,జి.జి రాళ్ల రైతులు జూన్ 12 నుండి జూన్ 18వ తేదీ,శభాష్ పురం రైతులు జూన్ 19 నుండి జూన్ 26 తేదీ,పీ.సీ కొండ రైతులు జూన్ 29 నుండి జూలై 2వ తేదీలలో వడ్డీలు చెల్లించి పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు.బ్యాంకు వారు ఇచ్చిన తేదీలలో మాత్రమే ఆ గ్రామాలకు సంబంధించిన పంట అప్పులు రెన్యువల్ చేయబడతాయని,నిర్ణీత గడువులో రాని రైతులు జులై నెలలో పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు. రెన్యువల్ కొరకు వచ్చే రైతులు రైతులకు సంబంధించిన ఒరిజినల్ 1బి, ఆధార్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను ఒకరోజు ముందుగా బ్యాంకు నందు అందజేయాలని ఆమె తెలియజేశారు. రైతులందరూ గ్రామాలకు కేటాయించిన తేదీలలో పంటల అప్పులను రెన్యువల్ చేసుకుని బ్యాంకు సిబ్బందికు సహకరించాలని బ్యాంకు మేనేజర్ కే.జలజ కుమారి తెలియజేశారు.

## అనారోగ్యంతో టీడీపీ నాయకుడు మృతి

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చిన్న వంగలి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు , అడ్వకేట్ గురు శేఖర్ రెడ్డి తండ్రి తిరుపాల్ రెడ్డి(82) ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటు అని ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి భూమా యువసేన నాయకుడు భూమా జగత్ విఖ్యాతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చాగలమర్రి మండలంలోని చిన్న వంగలి గ్రామానికి చేరుకుని మృతి చెందిన నాయకునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. భూమా కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా తిరుపాల్ రెడ్డి భూమా కుటుంబం వెంటే ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించేవారని , అటువంటి నాయకుని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఈయన వెంట భూమా యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అన్నదాత సంక్షేమం -- మోదీ లక్ష్యం ?

**బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ**



దేశంలోని రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి, నిరంతరం రైతు శ్రేయస్సు కోసం గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పనిచేస్తున్నారన్నారు. ఖరీఫ్ 2026 సీజన్‌కు గాను ఎరువుల సబ్సిడీకి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఎరువుల సబ్సిడీ కోసం ?41,534 కోట్ల భారీ నిధుల కేటాయింపు జరిగిందన్నారు . గత ఖరీఫ్ సీజన్ కంటే అదనంగా ?4,317 కోట్లు కేటాయింపు చేయడం జరిగింది . అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు పెరిగినా ,మన రైతులపై భారం పడకుండా చూసే బాధ్యతాయుత ప్రభుత్వం చీణూ ప్రభుత్వం అన్నారు . రైతులకు ఎలాంటి కొరత లేకుండా, సరసమైన ధరల్లో ణూూ ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు .

## పోషణ పక్వాడ కార్యక్రమాలు ప్రారంభం..

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



పౌష్టికాహారం, టీకాల గురించి వివరిస్తున్న డాక్టర్ ప్రత్యూష మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాలు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గురువారం ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రత్యూష , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుశీల ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రవేట్ మేటర్నిటీ ఆస్పత్రిలో కూడా పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ , సిడిపిఓ నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ చిన్నపిల్లలకు మొబైల్ దూరంగా ఉంచాలన్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నుండి ఆహారం తెచ్చి పిల్లలకు ఇవ్వరాదని, ఇంటిలో సహజంగా చేసిన ఆహారాన్ని మాత్రమే ఇవాళ అన్నారు. చిప్స్, కురుకురే వంటి జంక్ ఫుడ్స్ కు బదులుగా శనగలు, పప్పులు, పల్లీలు, చిరుధాన్యాలతో తయారైన పాప్ కార్న్, పండ్లు ఆరోగ్యకరమైన స్నాక్స్ ను వినియోగించాలని సూచించారు. పౌష్టికాహారంతో పాటు సరైన సమయానికి టీకాలను వైద్య సిబ్బంది చే వేయించాలని సూచించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ పౌష్టికాహార తయారీ పోటీలను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని తెలిపారు. చిన్నపిల్లల మానసిక, శారీరక పరిపక్వత కోసం బొమ్మల తయారీ తదితర పోటీలను నిర్వహించాలన్నారు. హానికరా అలవాట్లు మార్చుకోవాలని ఆమె సూచించారు. చక్కెరకు దూరంగా ఉంచాలని జ్ఞాపక శక్తి ఆలోచన వికాసం చిన్నపిల్లలకు దెబ్బతింటాయన్నారు. చిన్నపిల్లలకు మొబైల్ ఇవ్వడం ద్వారా కంటి చూపు, మెదడు అభివృద్ధిపై చెడు ప్రభావం చూపుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఇవ్వాలన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి:- ఏఐవైఎఫ్ డిమాండ్

**కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి**

**విద్యా సంవత్సరం పూర్తి అవ్వక ముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న గాని పట్టించుకోని విద్యాశాఖ అధికారులు:- జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లి ప్రభాకర్**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




విద్యా సంవత్సరం పూర్తకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయనమాట్లాడుతూ....... బద్వేలు పట్టణంలోని భాష్యం శ్రీ చైతన్య మొదలగు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లలో 2025-2026 విద్యా సంవత్సరం పూర్తి అవ్వకముందే ముందస్తుగానే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యాసంస్థలు 2026-2027 సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు పేరుతో గ్రామాలకు వెళ్లి ప్రతి పట్టణంలో తిరిగి ముందస్తుగా అడ్మిషన్లు చేసుకుంటే ప్రభుత్వ విద్యా సంస్థలలో అడ్మిషన్లు తగ్గిపోతుంది ప్రభుత్వ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు తగ్గిపోతే ప్రభుత్వ విద్యాసంస్థలు మూతబడి పోతాయి, ఇప్పుడే దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 2000 వేల ప్రభుత్వ పాఠశాలలు అడ్మిషన్ లేక మూసి వేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలను మూసివేస్తే ఇప్పుడు చదువుకుంటునటువంటి పేద విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లోకి వెళ్లి చదివే స్తోమత లేక చిన్న వయసులోనే గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు అలవాటు పడి దొంగతనాలకు వ్యభిచారాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. కాబట్టి అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నటువంటి కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోని ప్రభుత్వ పనులలో విద్యార్థులు చేరేలా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చే క్యాంపులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగానే అడ్మిషన్ చేసుకుంటే ఫీజు తగ్గుతుందని విద్యార్థులు తల్లిదండ్రులను మభ్యపెట్టి నుండి వేలాది రూపాయలు ఫీజులు చేస్తూ చేస్తున్నారు. వెంటనే వీటిని అరికట్టకపోతే విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మునిరత్నం రామకృష్ణ పాల్గొన్నారు.

# 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం... మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



పిల్లలను సోషల్ మీడియా దుష్ప్రభావాల నుంచి కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 13 ఏళ్లలోపు చిన్నారులను సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉంచేందుకు వీలుగా ఒక ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలో మంత్రుల బృందం, ఉన్నతాధికారులు, మెటా, యూట్యూబ్ వంటి ప్రముఖ సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పిల్లల్లో సృజనాత్మకత దెబ్బతినకుండా వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 13 నుంచి 16 ఏళ్లలోపు పిల్లలకు వారి వయసుకు తగిన కంటెంట్‌ను మాత్రమే అందుబాటులో ఉంచేలా విధివిధానాలు రూపొందించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా మహిళల పట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల డిజిటల్ భద్రతకు సంబంధించి ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు లోకేశ్ సూచించారు. వయసు నిర్ధారణ కోసం డి జి ల ా క ్ ం ్ తో అనుసంధానించిన 'ఏజ్ టోకెన్' విధానంపై దృష్టి సారించాలని తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. పాఠశాలల్లో 'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులకు, పీటీఎం సమావేశాల్లో తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కల్పిస్తామని వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులు... సున్నితమైన కంటెంట్‌ను పిల్లలకు దూరంగా ఉంచేందుకు తాము తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యాచరణకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫోన్ పరుగులు..పెట్టిన ఆఫీసర్లు!

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఆయన అధికారంలో లేకపోవచ్చు కానీ ఆయన మాటకు ఉన్న పవర్ మాత్రం తగ్గలేదని మరోసారి నిరూపితమైంది. గులాబీ దళపతి, మాజీ సీఎం కేసీఆర్ ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు.

పనులు పరుగులు పెడతాయని సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ సాక్షిగా తేలిపోయింది.సారు ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు అని విమర్శించే ప్రత్యర్థులకు, "ఆయన ఎక్కడున్నా శాసించగలరు" అని కేసీఆర్ తన స్టైల్‌లో సమాధానమిచ్చారు.

సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని కొట్యాల, అల్లీనగర్, అడవి మజీద్, క్షీరసాగర్ వంటి గ్రామాల్లో వందలాది ఎకరాల పంట పొలాలు నీరు లేక కళ్లముందే ఎండిపోతున్నాయి. కొండపోచమ్మ సాగర్ నుంచి సంగారెడ్డి, ఆలేరు కాలువలకు నీటిని వదులుతున్నా..తమ గ్రామాల కాలువలకు మాత్రం నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో, విసిగిపోయిన రైతులు డీసీసీబీ మాజీ డైరెక్టర్ అంజిరెడ్డిని ఆశ్రయించారు.

సీన్ లోకి ఎంట్రీ ఇచ్చిన 'ఎర్రవల్లి' బాస్!

రైతుల కష్టాన్ని విన్న అంజిరెడ్డి నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కేసీఆర్‌ను కలిశారు. ఎండిపోతున్న పంటల ఫోటోలను చూసిన కేసీఆర్, క్షణం కూడా ఆలస్యం చేయకుండా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేశారు. "రైతు కంట కన్నీరు రాకూడదు..పంటలు ఎండిపోతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? వెంటనే నీటిని విడుదల చేయండి" అంటూ తనదైన శైలిలో సూచించారు.

హుటాహుటిన పరుగులు పెట్టిన యంత్రాంగం!

ఆశ్చర్యకరంగా..కేసీఆర్ ఫోన్ చేసిన కాసేపటికే అధికార యంత్రాంగంలో చలనం వచ్చింది. అప్పటివరకు సవాలక్ష కారణాలు చెప్పిన అధికారులు, మాజీ సీఎం ఆదేశాలతో వెంటనే అలర్ట్ అయ్యారు. హుటాహుటిన కొండపోచమ్మ సాగర్ నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారు. కాలువల్లో నీరు ఉరకలెత్తుతుంటే రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది.

సోషల్ మీడియాలో వైరల్:

ఈ ఘటన ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అధికారంలో లేకపోయినా కేసీఆర్ ఒక ఫోన్ కాల్‌తో యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "సీఎం సీటులో ఉన్నా లేకున్నా.. కేసీఆర్ క్రేజ్ వేరు" అంటూ ఆయన అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ఫామ్ హౌస్ నుంచే పాలనను శాసించగల సత్తా ఆయనకు ఉందని ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది. తమ పంటలను కాపాడిన కేసీఆర్‌కు ఆయా గ్రామాల రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఎస్సీ ఎస్టీ కాలినీలపై పంచాయతీ సెక్రెటరీ కి ఎందుకంత అలుసు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని ఎస్సీ ,ఎస్టీ కాలనీలపై సోమిరెడ్డి పల్లె -1 పంచాయతీ సెక్రెటరీ వివక్ష చూపిస్తున్నట్లు ఆయా కులాల వారు చర్చించుకుంటున్నారు. వేసవి ఎద్దడి ఎక్కువ కావడంతో మంచినీటి సరఫరా కోసం జిల్లాస్థాయి అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఈ పంచాయతీ సెక్రెటరీకి అవి అమలు చేసిన పాపాన పోలేదు. గతంలో సుగాలి తండా, ఇప్పుడు అంబేద్కర్ నగర్ గ్రామస్తులను త్రాగడానికి కనీసం నీరు కూడా సరఫరా చేయలేకపోతున్నారు. ఒక చిన్న పైపు పోయిందంటేనే ఒక్క నిమిషంలో స్పందించే పంచాయతీ సెక్రెటరీ కేవలం ఈ కాలనీలపైనే వివక్షత చూపుతున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. అంబేద్కర్ నగర్ లో మూడు రోజులుగా బోర్ మోటా ర్ చెడిపోయినను వాళ్ళ అవసరాలు గుర్తించలేనంత దయనీయ స్థితిలో ఈ పంచాయతీ సెక్రెటరీ ఉన్నాడంటే ఇతను నిర్వహించే విధులు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చును. ఎస్సీ, ఎస్టీ కాలిని లలో మాత్రమే నిర్లక్ష్యం వహిస్తున్నాడు. మేజర్ పంచాయతీకి ఇటువంటి పంచాయతీ సెక్రెటరీ నియమించడం పట్ల అందులోని ఎటువంటి వాటికి స్పందించకపోవడంలో మండల స్థాయి అధికారుల ప్రమేయం ఉందంటూ పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అంబేద్కర్ నగర్ కు వెంటనే బోరును బిగించి మంచినీటి సరఫరా చేయవలెనని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## మాచాపురం గ్రామం త్రాగునీటి కోసం బోరు వేయించిన మాజీ ఎంపీ బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

నందవరం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో నెలకొన్న తీవ్రమైన మంచినీటి కొరతతో గ్రామ ప్రజలు రోజువారీ జీవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్యను ప్రజాప్రాధాన్యంగా తీసుకుని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల ఉపాధ్యక్షులు మాచాపురం కోటేశ్వరరావు గారు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక గారి దృష్టికి తీసుకెళ్లారు."ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే శ్రీమతి బుట్టా రేణుక గారు, విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి, సమస్య తీవ్రతను తన భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి వివరించారు. ప్రజల కష్టాలను గమనించిన ఆయన, ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టి, లి"బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాచాపురం గ్రామంలో మంచినీటి కోసం బోర్ వేయించడం జరిగింది."ఈ చర్యతో గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక నీటి సమస్యకు ఉపశమనం కలిగేలా కీలక పరిష్కారం లభించిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. లి"గ్రామస్థులు బుట్టా రేణుక గారికి, బుట్టా శివ నీలకంఠ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు."ఈ కార్యక్రమంలో వరద రాజు గారు, ఎజికెలు గారు, దిలీప్ గారు, సతీష్ గారు, రవి గారు, శాంతన్న గారు, చిన్నరాజు గారు తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమావేశం నిర్వహించడం జరిగింది

**ఉదయం న్యూస్ రుద్రవరం**

రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామం పరిధిలో గల పాడిరైతులతో హెరిటేజ్ సంస్థ రీజనల్ హెడ్ శ్రీ నాగప్ప రావు, ఏరియా మేనేజర్ నారాయణ రెడ్డీ గారు, సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అలాగే పాడి పరిశ్రమ వ్యవసాయానికి ప్రత్యామ్నాయ రంగం అని వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం లో నష్టాలు చవిచూసిన వారు పాడి పరిశ్రమ ద్వారా లాభాలు ఆర్జిస్తున్నారని అన్నారు. రైతుకు నేరుగా ఖాతాల్లో వారి సొమ్మును చేరేలా చేస్తున్నామని దీని వలన దళారి వ్యవస్థ ను రూపుమాపడానికి హెరిటేజ్ సంస్థ చిత్తశుద్ధితో ఉందన్నారు. ముత్తలూరు గ్రామం లోని న్యూజ సెంటరు ఖుఅఎబ హెరిటేజ్ సంస్థకు పాలను పంపిస్తున్న రైతులలో అధిక ఉత్పత్తి చేసిన రైతులు పాపయ్య , ఆది నరసింహుడు, సుబ్రమణ్యం లకు మెమెంటో అందచేసి సన్మానించారు. ప్రస్తుతం మార్కెట్లో ప్రభుత్వ డెయిరీ ల ఇచ్చే ధరతో పోలిస్తే హెరిటేజ్ సంస్థ 8 రూ.. అధికంగ ఇస్తుందన్నారు . పాల ఉత్పత్తి చేస్తున్న రైతులు విరివిగా దానా, కాల్షియం వంటివి వాడటమే కాకుండా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు, చికిత్స అందించాలి



అనే విషయాలను వివరించారు. ఈ సందర్బం గా హెరిటేజ్ సంస్థ అధికారులను పాడిపరిశ్రమ రైతులు ధన్యవాదములు తెలియచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లిఖార్జున రావు బనగానపల్లె, మేనేజర్, శివారెడ్డి అయ్యలూరు మెట్ట మేనేజర్, ముత్తలూరు గ్రామం పాడిపరిశ్రమ రైతులు పాల్గొన్నారు.

# పోటా పోటీన వేలం పాటలు





పంచాయతీ కి ఐదున్నర లక్షలు పెరిగిన ఆదాయం

**కౌతాళము ఉదయం న్యూస్:**

పంచాయతి కార్యాలయంలో వేలం పాటలు పోటా పోటీన జరిగింది. ఈ వేలం పాటలు ఈడిగ ఉపేంద్ర మరియు శివమ్మ మరియు రామకృష్ణ మధ్యన వేలం పాటలు హోరా హోరాగా సాగింది. చివరకు ఈడిగ ఉపేంద్ర బండి మెట్ట 17 లక్షల 27 వేలుకు దక్కించుకున్నారు. గత సంవత్సరంలో 11 లక్షల డెబ్బై వేలుకు ఉండిన బండిమెట్ట ఈ సంవత్సరం 17 లక్షల 27 వేలుకు పోవడంతో ఐదున్నర లక్షలు పంచాయతీకి ఆదాయం సమకూరింది.

శంకభేరి వులిగయ్య కమేలి పాట రెండు లక్షల ఇరవై వేలకు దక్కించుకున్నారు మరియు సంత మార్కెట్ రామకృష్ణ లక్ష రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ యోగిశ్వర్ రెడ్డి కార్యదర్శి నవీన్ పంచాయతీ కార్యాలయం సిబ్బంది మరియు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు సోమ్లా నాయక్, మద్దిలేటి. మంజు, మధు. రంగన్న సిబ్బంది పాల్గొన్నారు.

## కిరాతకంగా గొంతు కోసి చంపిన వెంకటేష్

**కడప బ్యూరో ఉదయం ప్రతిని**



కాజీపేట మండలం అగ్రహారంలో కీర్తన అనే విద్యార్థిని శుక్రవారం గొంతు కోసి కిరాతకంగా చంపిన వెంకటేష్.. వివరాల్లోకెళితేకీర్తన కాజీపేట ఏపీ మోడల్ స్కూల్ లో సెకండ్ ఇయర్ పూర్తి చేసింది..కీర్తన తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన సందర్భంలో ఎవరూ లేని సమయంలో ఇంటిలోకి ప్రవేశించి అమ్మాయిని గొంతు కోసినట్లు సమాచారం..ఇరువురు ఒకే కులానికి చెందినవారు కావడం గత కొంతకాలంగా కీర్తనను ప్రేమిస్తున్నట్లు సమాచారం..కీర్తన తండ్రి రామకృష్ణ ఇంటి వద్ద వచ్చి చూడగా రక్తపు మడుగుల్లో పడి ఉండడంతో హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లారు..కీర్తన మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపిన బంధువులు..నిందితున్ని మైదుకూరు పోలీస్ స్టేషన్లో విచారణ చేస్తున్న పోలీసులు..

# కరోనా సోకి బాలికకు మాట పడిపోయింది!



కొవిడ్ వైరస్ సోకి తగ్గినా ఆ తర్వాత అనేక వ్యాధులకు కారణం అవుతుందని ఇప్పటికే ఎన్నోసార్లు రుజువు అయింది. కరోనా అనంతర సమస్యలతో ఏళ్లు గడిచినా ఇప్పటికీ ఎంతో మంది బాధ పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఓ ఘటన మానవాళిని మరోసారి భయపెడుతోంది. కరోనా సోకిన ఓ బాలికకు మాట పడిపోవడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది. ఎలా జరిగింది. ప్రస్తుతం ఆ బాలిక పరిస్థితి ఎలా ఉందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

కరోనా మహమ్మారి. 2019 లో తొలిసారి వెలుగులోకి వచ్చిన ఈ వైరస్.. ప్రపంచం మొత్తాన్ని అతలాకుతలం చేసింది. కరోనాకు పుట్టినిల్లుగా భావిస్తున్న చైనా నుంచే ఈ వైరస్ వ్యాప్తి చెందిందని అనేక ప్రపంచ దేశాలు, సంస్థలు ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పాయి. అయినా ఈ ఆరోపణలను చైనా ఖండిస్తూనే వస్తోంది. మరోవైపు.. కరోనా మహమ్మారి వచ్చి కోలుకున్న తర్వాత కూడా ఎన్నో ఆరోగ్య సమస్యలు బాధితులను వెంటాడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే కొంతమంది కొవిడ్ సోకి చనిపోగా.. మరికొందరు కొవిడ్ అనంతర సమస్యలతో మృతి చెందిన వారు కూడా ఉన్నారు. ఇక కరోనా సోకి తగ్గిన తర్వాత వచ్చే కొన్ని వ్యాధులు దీర్ఘకాలికంగా ఉంటాయని పలు సంఘటనల ద్వారా తెలుస్తోంది. కరోనా సోకిన ఓ 15 ఏళ్ల బాలికకు గొంతు పోయిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రంలో ఈ సంఘటన జరిగింది. కొవిడ్ సోకడం వల్ల 15 ఏళ్ల బాలికకు మాట పడిపోయింది. ఈ ఘటన వెలుగు చూడటం స్థానికంగానే కాకుండా యావత్ ప్రపంచాన్ని ఒక్కసారిగా భయభ్రాంతులకు గురి చేసింది. కొవిడ్‌కు కారణమైన సార్స్‌కోవ్ 2 వైరస్.. మానవుల నాడీ మండలాన్ని దెబ్బ తీస్తుందని చెప్పడానికి ఇదే సంకేతమని మసాచుసెట్స్ కన్ను, చెవి ఆస్పత్రి డాక్టర్లు వెల్లడించారు.

మసాచుసెట్స్‌కు చెందిన ఓ 15 ఏళ్ల బాలికకు గతంలో కొవిడ్ వైరస్ సోకింది. అయితే కొన్ని రోజులపాటు ఇంట్లోనే చికిత్స తీసుకున్నా ఆ బాలికకు వైరస్ తగ్గలేదు. దీంతో 13 వారాల తర్వాత శ్వాస కోశ సమస్యలతో ఆస్పత్రిలో చేరింది. దీంతో ఆ బాలికను పరీక్షించిన డాక్టర్లు సంచలన విషయాన్ని కనుగొన్నారు. ఆమెకు వివిధ టెస్ట్‌లు నిర్వహించిన డాక్టర్లు ఆ బాలిక స్వరపేటికలో రెండు స్వర తంత్రులూ నిస్తేజమై గొంతు సంబంధ పక్షవాతం వచ్చినట్లు కనుగొన్నారు. ఈ ఘటన డాక్టర్లనే ఆశ్చర్యపరిచింది. దీంతో ఆ బాలిక గొంతుకు డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. గొంతుకు రంధ్రం చేసి ఒక గొట్టాన్ని ఏర్పాటు చేసి ఊపిరి ఆడేటట్లు చేశారు. ఇలా గొంతులో గొట్టం ద్వారా శ్వాస తీసుకోవలసిన పరిస్థితి 13 నెలలపాటు కొనసాగిందని డాక్టర్లు వెల్లడించారు.

# మనదే తప్పు



పాకిస్థాన్‌లో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఇక మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం అవినీతి ఆరోపణలతో జైలు శిక్ష అనుభవిస్తుండగా.. మరో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ ఎన్నికల శంఖారావాన్ని మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే గత ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంపై నవాజ్ షరీఫ్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇమ్రాన్ సర్కార్ అనుసరించిన విధానాల కారణంగానే ప్రస్తుతం ప్రపంచ దేశాలు, సంస్థల ముందు పాకిస్థాన్ అడుక్కుతింటోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఆర్థిక సంక్షోభంతో దాయాది దేశం పాకిస్థాన్ పతనం అంచున నిలిచింది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోవడంతో అడుక్కుతినే పరిస్థితికి వచ్చింది. అప్పు కోసం ప్రపంచ దేశాలను, ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ - ఐఎంఎఫ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. ఇక పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. అయితే ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేందుకు పాక్ ప్రభుత్వం ప్రజలపై భారీగా పన్నులను పెంచేసింది. విద్యుత్, గ్యాస్, ఇంధన ధరలను భారీగా పెంచింది. ఇక గత కొన్ని సంవత్సరాలుగా లండన్ వెళ్లిన పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్.. ఎన్నికల వేళ మళ్లీ స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ క్రమంలోనే తోషఖానా కేసులో దోషిగా తేలి మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితం అనుభవిస్తుండటం తో ఎన్నికల ప్రచారంలో నవాజ్ షరీఫ్ దూసుకెళ్తున్నారు. మరోసారి పాక్ ప్రధాని పదవిని దక్కించుకోవాలని అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్‌ను ఉద్దేశించి నవాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభానికి భారత్, అమెరికా కారణం కాదని.. పాకిస్థాన్ ప్రభుత్వమే కారణమని తెలిపారు. పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ నవాజ్ షరీఫ్ ఈ వాఖ్యలు చేశారు. గతంలో 1993, 1999, 2017 లో పాకిస్థాన్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ పనిచేశారు. ప్రస్తుతం మరోసారి ప్రధాని కావాలని ఎన్నికల బరిలోకి దిగారు. ఇవాళ పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితికి భారత్, అమెరికా, ఆఫ్ఘనిస్తాన్ కారణం కాదని నవాజ్ షరీఫ్ పేర్కొన్నారు. వాస్తవానికి పాక్‌ను పాకిస్థాన్ తగలబెట్టుకుందని తెలిపారు. 2018 లో పాక్ సైన్యం రిగ్గించే చేయడం ద్వారా పాకిస్థాన్‌లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సంచలన ఆరోపణలు చేశారు. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం వల్లే పాకిస్థాన్ ప్రజలకు కష్టాలు వచ్చాయని.. అదే ఆర్థిక పతనానికి కారణం అయిందని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించారు. ఇక పాక్ సైన్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘించినప్పటికీ చట్టబద్ధత కల్పిస్తారని పాకిస్థాన్ న్యాయవ్యవస్థ పైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరోవైపు.. భారత్‌తో తాను మెరుగైన సంబంధాలను మెరుగుపరుచు కోవాలని అనుకున్నట్లు.. ఇటీవల నవాజ్ షరీఫ్ తెలిపారు. 1999 కార్గిల్ యుద్ధం తనకు తెలియకుండా జరిగిందని నవాజ్ వ్యాఖ్యానించ్డం ఇరు దేశాల మధ్యే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయా ంశంగా మారింది. తాను పాక్ ప్రధానిగా ఉన్న హాయాంలోనే ఇద్దరు భారత ప్రధానులు అటల్ బిహారీ వాజ్‌పేయ్, నరేంద్ర మోదీలు పాకిస్తాన్ సందర్శించిన విషయాన్ని నవాజ్ షరీఫ్ ఇటీవల గుర్తు చేశారు.

# వీసాల రెన్యూవల్ ఇక నుంచి అమెరికాలోనే!

హెచ్1 బీ వీసాదారులకు అమెరికా గుడ్‌న్యూస్ చెప్పింది. ఇక నుంచి హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం.. వీసాదారులు తమ స్వదేశానికో లేక విదేశాలకో వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి అమెరికాలోనే హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్‌కు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. వివిధ దేశాల నుంచి అమెరికాలో పని చేసేందుకు వెళ్లిన వారు హెచ్? 1బీ వీసాలతో అక్కడ నివసిస్తారు. అయితే ఈ హెచ్ 1 బీ వీసాలు 3 ఏళ్ల కాలవ్యవధికి అందిస్తారు. ఆ 3 ఏళ్ల తర్వాత వాటిని మళ్లీ రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసుకునేందుకు ఇప్పటివరకు వీసాదారులు చాలా కష్టాలు పడాల్సి వచ్చేది. ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం వారి స్వదేశానికో లేక ఇతర విదేశాలకో వెళ్లి రెన్యూవల్ చేసుకునే వారు. అయితే ఇక నుంచి అలాంటి ప్రక్రియకు చెక్ పెడుతున్నట్లు అమెరికా తెలిపింది. అమెరికాలో పనిచేస్తున్న హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలోనే వాటిని రెన్యూవల్ చేసుకునేలా కొత్త నిర్ణయాన్ని ప్రకటించింది.

ఇక నుంచి హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అమెరికా చర్యలు చేపట్టింది. వీసా నిబంధనల్లో తాజాగా మార్పులు చేసింది. అమెరికాలోనే ఈ వీసాలను రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా 20 వేల హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసే ప్రక్రియకు అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే వచ్చే ఏడాది జనవరిలో ఈ ప్రక్రియను అమలులోకి తీసుకు వచ్చేందుకు అమెరికా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అయితే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్కు సంబంధించి ప్రస్తుతానికి విధివిధానాలపై ఎలాంటి స్పష్టత లేదని బ్లూమ్ బర్గ్ లా వెల్లడిం చింది. ఎవరు అర్హులనే విషయం ఫెడరల్ రిజిస్టర్ నోటీసు విడుదలయ్యాకే తెలుస్తుందని పేర్కొంది. అయితే ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ ప్రక్రియకు సంబంధించి వైట్ హౌస్ అధికారులు తాజాగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ క్రమం లోనే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం వీసాదారులు ఒక్క మెయిల్ చేస్తే సరిపోతుందని సూచించారు. భారత్‌లో హెచ్ 1బీ వీసాల కోసం చాలా మంది ఎదురు చూస్తూ ఉంటారని.. వాటి కోసం భారతీయులు నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని.. ఈ నవంబరులో అమెరికా విదేశాంగ శాఖ ఉప మంత్రి జూలీ స్టఫ్ట్ పేర్కొన్నారు. భారతీయులకు త్వరగా వీసాలు పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ పైలట్ కార్యక్రమంతో భారతీయులే ఎక్కువగా లబ్ధిపొందు తారని అమెరికా అధికారులు వివరించారు. గతంలో వీసా రెన్యూవల్ చేసుకునేందుకు హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా దాటి వెళ్లాల్సి వచ్చేది. సాధారణంగా ఈ హెచ్ 1 బీ వీసాల గడువు మూడేళ్లు ఉంటుంది. దాన్ని మరో మూడేళ్లు పొడిగించుకోవ డానికి హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా నుంచి స్వదేశం తిరిగిరావడమో లేక మరేదైనా దేశానికి వెళ్లి రెన్యూవల్ చేసుకోవడమే చేసుకోవాల్సి ఉండేది. గత జూన్ నెలలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించినపుడు ఈ వీసా రెన్యూవల్ కష్టాలను తప్పించేందుకు డొమెస్టిక్ రెన్యూవల్ పద్ధతిని తీసుకొస్తామని అమెరికా హామీ ఇచ్చింది. దానిలో భాగంగానే తాజాగా ఈ పైలట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

## సోదరుడికి కిడ్నీ దానం చేసిన మహిళ..

ఆపదలో ఉన్న తన సోదరుడిని కాపాడటమే ఆ మహిళ చేసిన అతి పెద్ద తప్పు అయింది. కిడ్నీ పాడై అనారోగ్యంతో కొట్టు మిట్టాడుతున్న తన సోదరుడికి కిడ్నీ ఇచ్చి ఆదుకుంది అతని సోదరి. అయితే ఇదే ఆమె కాపురాన్ని కూల్చింది. తన సోదరుడికి కిడ్నీ ఇచ్చినట్లు చెప్పడంతో ఆ మహిళ భర్త విడాకులు ఇచ్చేశాడు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అయితే తన భర్త వాట్సాప్‌లోనే ట్రిపుల్ తలాక్ చెప్పడంతో ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఉత్తరప్రదేశ్‌లోని బైరియాహిలో ఓ మహిళ నివసిస్తోంది. ఆ మహిళ సోదరుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే అతనికి ఒక కిడ్నీ పూర్తిగా పాడైంది. అయితే ఆ వ్యక్తికి వెంటనే కిడ్నీ మార్పిడి చేయాలని డాక్టర్లు సూచించారు. ఆ వ్యక్తికి కిడ్నీ కొనేంత ఆర్థిక స్తోమత లేదు. పైగా కిడ్నీ ఇచ్చేవారు కూడా ఎవరూ దొరకలేదు. దీంతో ఆ బాధితుడి సోదరి తన కిడ్నీని ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. సోదరుడి బాధలు చూడలేక తన కిడ్నీ దానం చేయాలని నిర్ణయించుకుంది. దీంతో డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. ఆ మహిళ కిడ్నీని తీసి.. ఆమె సోదరుడికి విజయవంతంగా అమర్చారు. సక్సెస్‌ఫుల్‌గా ఆపరేషన్ పూర్తి కాగా.. ప్రస్తుతం ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అయితే ఈ ఆపరేషన్ తర్వాతే అసలు ఘటన జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన సోదరుడికి కిడ్నీ దానం చేసినట్లు ఆ మహిళ.. సౌదీ అరేబియాలో పని చేస్తున్న తన భర్తకు వెల్లడించింది. ఆ విషయం విన్న మహిళ భర్త తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. ఫోన్‌లోనే తన భార్యను దూషించాడు. అనంతరం ఆ వ్యక్తి అంతటితో ఆగకుండా ఏకంగా వాట్సాప్ ద్వారా ఆ మహిళకు ట్రిపుల్ తలాక్ చెప్తూ విడాకులు ఇచ్చేశాడు. ఆ వ్యక్తి ప్రశంసించడం పోయి తిట్టడంతో ఆ మహిళ షాక్ అయింది. తనకు తన భర్త సౌదీ అరేబియా నుంచి వాట్సాప్‌లో ట్రిపుల్ తలాక్ చెప్పడంతో సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది.

# 5 రోజులు బ్యాంకులు బంద్...



బ్యాంకుల్లో మీకు ఏదైనా పని ఉందా? కొత్త ఏడాదికి ముందు బ్యాంకుల్లో డిసెంబర్ 31 డెడ్‌లైన్స్ చాలానే ఉన్న సంగతి తెలిసిందే. ఆ పనులు చేసుకోవడానికి ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉంది. అయితే ఇప్పుడు క్రిస్‌మస్ పండగ సహా వీకెండ్ నేపథ్యంలో వరుసగా సెలవులు వస్తున్నాయి. అంతటా వరుసగా 3 రోజులు బ్యాంకులు బంద్ ఉండగా.. ఇంకా కొన్ని ప్రాంతాల్లో 5 రోజుల వరకు సెలవులు ఉండటం గమనార్హం. క్రిస్‌మస్ పండగ ఈ సారి సోమవారం వచ్చింది. దీంతో ఆ రోజు డిసెంబర్ 25న దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేసి ఉంటాయి. ఇక అంతకుముందు డిసెంబర్ 23న నాలుగో శనివారం, డిసెంబర్ 24న ఆదివారంతో కలిపి దేశవ్యాప్తంగా అన్ని చోట్లా వరుసగా 3 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవన్నమాట. ఇది లాంగ్ వీకెండ్ అని చెప్పొచ్చు. అయితే కొన్ని రాష్ట్రాల్లో, కొన్ని ప్రాంతాల్లో చూసుకుంటే క్రిస్మస్ సహా స్థానిక పండగల నేపథ్యంలో 5 రోజుల వరకు బంద్ ఉన్నాయి. మరి ఈ నెలలో బ్యాంకులు ఆఖరి 10 రోజుల్లో ఎప్పుడెప్పుడు మూసివేసి ఉంటాయనే వివరాలు చూద్దాం. బ్యాంకుల్లో చాలా మందికి ఎప్పుడూ ఏదో ఒక పని ఉంటుంది. డిసెంబర్ నెలతో ఈ సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో చాలా ఆర్థిక కార్యకలాపాల కోసం బ్యాంకులతో పని ఉంటుంది. అందుకే ఏ రోజు సెలవు ఉంటుందో.. ఏ రోజు బ్యాంకు పని చేస్తుందో తెలుసుకొని దానికి అనుగుణంగా షెడ్యూల్ చేసుకోవాలి. ఇంకా కొన్ని స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి వాటి గడువు కూడా చాలా బ్యాంకుల్లో డిసెంబర్ 31తో ముగుస్తోంది. అందుకే బ్యాంకు సెలవులు ఎప్పుడెప్పుడు ఎక్కడ ఉన్నాయో ఇక్కడ చూడండి.
క్రిస్‌మస్ బ్యాంక్ సెలవులు.. ఎక్కడ.. ఎలా..
డిసెంబర్ 25 – సోమవారం– దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్. డిసెంబర్ 26– మంగళవారం– క్రిస్‌మస్ సెలబ్రేషన్స్– మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయల్లో బ్యాంకులు మూసివేసి ఉంటాయి. డిసెంబర్ 27– బుధవారం– క్రిస్‌మస్ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు బంద్. ఇక డిసెంబర్ 24న ఆదివారం, డిసెంబర్ 23 నాల్గవ శనివారం కాబట్టి.. ఇక్కడ 5 రోజుల వరకు సెలవులు ఉన్నాయని గమనించాలి. సమస్యలు ఎప్పుడు వస్తాయి, వాటి లక్షణాలు ఏంటి? అయితే బ్యాంకులకు సెలవులు ఉన్నప్పటికీ.. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలు పనిచేస్తాయి. ఏటీఎం లు, డిపాజిట్ మెషీన్లు కూడా అందుబాటులో ఉంటాయి. ఏదైనా కచ్చితంగా బ్యాంకులు వెళ్లి చేసుకోవాల్సిన పనులకు మాత్రం ఆటంకం కలుగుతుంది. అందుకే.. బ్యాంక్ సెలవుల్ని బట్టి పనుల్ని షెడ్యూల్ చేసుకోవడం ఉత్తమం. ఇక వచ్చే ఏడాది కూడా జనవరి నెలలో బ్యాంకులకు చాలానే సెలవులు ఉంటాయని చెప్పొచ్చు. జనవరి 1 సహా సంక్రాంతి సెలవులు చాలా చోట్లే ఉంటాయి.

# ఇంకా పెరుగుతూనే ఉందిగా!

క్యాపిటల్ గూడ్స్ కేటగిరీ స్టాక్ తమ ఇన్వెస్టర్లకు అదిరే గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్క షేరుకు 4 షేర్లు బోనస్‌గా అందించనున్నట్లు తెలిపింది. దీంతో ఈ కంపెనీ షేర్లు దూసుకెళ్తున్నాయి. గత 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతం పెరిగింది. 5 ఏళ్ల కాలంలో చూసుకుంటే 350 శాతం రిటర్న్స్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.
దేశంలో మరోసారి కరోనా మహమ్మారి విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ట్రేడింగ్ లో ఒక్కసారిగా కుప్పకూలాయి. ఇవాళ ఒడుదొడుకుల్లో ట్రేడింగ్ అవుతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లోనూ క్యాపిటల్ గూడ్స్ పరిశ్రమలో సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ ( కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. గడిచిన 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతానికిపైగా పెరిగింది. అందుకు ప్రధాన కారణం ఈ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రతిపాదించడమే. దీంతో ఈ టవర్ మేకింగ్ కంపెనీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కంపెనీలో ఒక్క షేరు ఉన్న వారికి 4 షేర్లు ఉచితంగా బోనస్‌గా లభిస్తాయి. బుధవారం, డిసెంబర్ 20వ తేదీన జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల ఇష్యూకు ప్రతిపాదన చేసింది. ఒక్క ఈక్విటీ షేరు కలిగి ఉన్న షేర్ హోల్డర్లకు నాలుగు షేర్లు ఉచితంగా అందించనుంది. అయితే అర్హత ఉన్న షేర్ హోల్డర్లకు షేర్లు కేటాయించేందుకు రికార్డు తేదీని ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. ఈ విషయాన్ని ఎక్స్ఛేంజీ ఫైలింగ్ లో సెపరేట్ గా తెలియజేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. మొత్తంగా 126,28,21,120 ఈక్విటీ షేర్లను బోనస్ షేర్లుగా జారీ చేయాలని డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించింది. 2023 సెప్టెంబర్ 30 నాటికి అందుబాటులో ఉన్న కంపెనీ సెక్యూరిటీ ప్రీమియం ఖాతా నుంచి బోనస్ ఈక్విటీ షేర్లు జారీ చేస్తారు. సెప్టెంబర్ 30 నాటికి రూ. 38,450.07 లక్షల నిధులు ఉచిత నిల్వలుగా లేదా క్యాపిటలైజేషన్ కోసం అందుబాటులో ఉన్న షేర్ ప్రీమియంగా ఉంది. బోర్డ్ మీటింగ్ తేదీ నుండి 2 నెలలలోపు బోనస్ షేర్లను క్రెడిట్ చేయనుంది.



హైరిటర్న్స్.. గత 3 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ స్టాక్ 408 శాతం పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడిని అందించింది. గత ఐదు సంవత్సరాలలో 353 శాతం పెరిగింది. గత సంవత్సరంలో చూసుకుంటే 5.23 శాతం పెరిగింది. 2023 లో ఇప్పటివరకు 9.91 శాతం పెరిగింది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 64.75. 52 వారాల కనిష్ట స్థాయి రూ. 36.25 గా ఉంది. గురవారం ట్రేడింగ్ లో ఈ స్టాక్ 5.78 శాతం పెరిగి రూ. 63.10 వద్ద ట్రేడ్ అవుతోంది. 5 శాతం మేర పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందించింది. మూడేళ్ల క్రితం ఇందులో రూ. 1లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 5 లక్షల పైన ఉంటుంది. అంటే రూ.4 లక్షలు లాభాలు వచ్చాయి

# 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్..



ఐనాక్స్ ఇండియా ఐపీఓ అదరగొట్టింది. గురువారం రోజున స్టాక్ మార్కెట్లలో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఐపీఓ గరిష్ఠ ధరతో పోలిస్తే ఒక్కో షేరుపై రూ.290 మేర లాభాలు అందించింది. ఆ వివరాలు తెలుసుకుందాం.
ఐనాక్స్ ఇండియా ఐపీఓలో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లకు హై రిటర్న్స్ అందించింది. ఈ రోజు స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయిన ఐనాక్స్ ఇండియా ఐపీఓ భారీ లాభాలు అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 660తో (అప్పర్ లిమిట్) తో పోలిస్తే ఏకంగా 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఒక్కో షేరు ధర రూ. 949.65 వద్ద లిస్టింగ్ అయింది. అంటే ఒక్క షేరుపై ఏకంగా రూ.300 మేర లాభాలు వచ్చాయి. అయితే, మార్కెట్లలో కరోనా అనిశ్చితితో మళ్లీ కాస్త వెనక్కి తగ్గింది. ప్రస్తుతం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో 3 శాతం తగ్గి 921 స్థాయి వద్ద కొనసాగుతోంది. అయినప్పటికీ ఇన్వెస్టర్లకు మంచి లాభాలే అందించినట్లవుతుంది. ఐనాక్స్ ఇండియా ఐపీఓ డిసెంబర్ 14వ తేదీ నుంచి డిసెంబర్ 18 మధ్య సబ్ స్క్రిప్షన్ కు వచ్చింది. ఈ సందర్భంగా ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది. 61.28 రెట్లు మేర సబ్‌స్క్రిప్షన్ అయింది. క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ 147.80 రెట్లతో ముందు వరసలో ఉన్నారు. హై నెట్ వర్త్ ఇండివిద్యువల్, రిటైల్ ఇన్వెస్టర్స్ వరుసగా 53.20 రెట్లు, 15.3 రెట్లు సబ్ స్క్రైబ్ చేసుకున్నారు. ఐనాక్స్ ఇండియా క్రయోజనిక్ ఈక్విప్‌మెంట్ తయారీలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇస్రో కోసం ట్రెయిలర్ మౌంటెడ్ హైడ్రోజన్ ట్రాన్స్‌పోర్ట్ ట్యాంక్ తయారు చేసిన తొలి సంస్థగా ఐనాక్స్ ఇండియా నిలిచింది. గత ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికంలో ఐనాక్స్ సీవీఓ కంపెనీ బలమైన ఫలితాలను ప్రకటించింది. 17 శాతం నెట్ ప్రాఫిట్ వృద్ధితో రూ.152.7 కోట్లు లాభాలు చూపించింది. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 23.4 శాతం పెరిగి రూ. 966 కోట్లుగా నమోదైంది. ఐపీఓ పరంగా చూసుకుంటే మార్కెట్లలో 75 –80 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అవుతుందని అంచనా వేసినా ప్రస్తుతం మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితులు ప్రతికూల ప్రభావం చూపాయి. దీంతో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ప్రస్తుతం ప్రాఫిట్ బుకింగ్ సెటిమెంట్ కనిపిస్తోంది. దీంతో ఈ షేర్లు పడిపోతున్నాయని చెప్పవచ్చు. ఎన్ఎస్ఈలో ఇవాళ్టి ట్రేడింగ్ లో చూస్తే లిస్టింగ్ ప్రైస్ రూ.660గా ఉంది. అలాగే ఇంట్రాడే హై వాల్యూ రూ.979 స్థాయిని తాకింది. ప్రాఫిట్ బుకింగ్స్ తో ఒక స్థాయిలో రూ.855.10 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని మళ్లీ రూ.921 స్థాయికి చేరింది. ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది.

# డబ్బు ఆదా చేయొచ్చు!

డిసెంబర్ నెల చివరికి వచ్చేశాం. కొద్ది రోజుల్లోనే 2023 కు బై బై చెప్పేసి 2024 లోకి అడుగుపెట్టనున్నాం. కొత్త ఏడాదిలో తాము చేయాలనుకుంటున్న పనులు , ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకుంటారు చాలా మంది. అలాగే గత సంవత్సరంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగాలను భావిస్తారు. ఇది ఆర్థిక అంశాల్లో చాలా ముఖ్యమైన అంశం. అందుకే కొత్త ఏడాదిలో ఆర్థిక ప్రణాళిక సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. పెట్టుబడులను సమీక్షించుకుంటూ కొత్త పెట్టుబడులు, ఇతర అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొత్త ఏడాది మొత్తం ఆర్థిక స్వావలంబన సాధించడానికి ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం. అందుకు కార్యాచరణ మూడు భాగాలుగా ఉంటుంది. అందులో మొదటిది తప్పనిసరిగా తీసుకోవలసిన జాగ్రత్తలు. రెండోది పెట్టుబడి మార్గాల్లో రాబడి సమీక్షించుకోవడం. మూడోది పెట్టుబడి లేదా ఖర్చుల సమతౌల్యం చూసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ జాగ్రత్తల్లో మొదటి ముఖ్యమైన అంశం ఇన్సూరెన్స్. తగినంత జీవిత బీమా, ఆరోగ్య బీమా అనేది కచ్చితంగా ఉండాలి. ఈ విషయంలో ఎలాంటి ఏమరపాటు ఉండకూడదు. చాలా మంది ఇన్సూరెన్స్ భవిష్యత్తులో ఎప్పుడైనా అవసరం అనిపిస్తే తీసుకోవచ్చు లే అని వాయిదా వేస్తూంటారు. ఇది సరైన ఆలోచన కాదు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా ఏటా పెరుగుతుందని గుర్తుంచుకోవాలి. అలాగే కొన్ని రకాల వ్యాధులకు బీమా కవరేజ్ వెంటనే అమల్లోకి రాదు. అందువల్ల అవసరాలకు సరిపోయే బీమా వెంటనే తీసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ లో మరొక ముఖ్యమైన విషయం.. జీవిత భాగస్వామికి, ముఖ్యమైన వారికి మన పెట్టుబడి వివరాలపై అవగాహన ఉండాలి. ఏదైనా అనుకోని విపత్తు జరిగితే ముఖ్యమైన వివరాలు సులభంగా అందేలా చూసుకోవాలి.
పెట్టుబడి మార్గాల రాబడి సమీక్ష... పెట్టుబడి మీద రాబడిని అర్థం చేసుకోవడానికి వివిధ కొలమానాలు ఉంటాయి. వాటిలో ముఖ్య మైనవి మొత్తం రాబడి , వార్షిక వృద్ధి, ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్. అన్ని పెట్టుబడి మార్గాలకు ఒకే కొలమానాన్ని వాడలేము. ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు మొత్తం రాబడి, వార్షిక ప్రీమియంకు ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, మ్యూచువల్ ఫండ్స్‌కు ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్ అనే కొలమానాలను ఉపయోగించాలి. మార్గంలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి చేస్తే అవి ఏడాది దాటిన తర్వాత నుంచిగా గణించాలి.

# కరోనా సోకి బాలికకు మాట పడిపోయింది!



కొవిడ్ వైరస్ సోకి తగ్గినా ఆ తర్వాత అనేక వ్యాధులకు కారణం అవుతుందని ఇప్పటికే ఎన్నోసార్లు రుజువు అయింది. కరోనా అనంతర సమస్యలతో ఏళ్లు గడిచినా ఇప్పటికీ ఎంతో మంది బాధ పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఓ ఘటన మానవాళిని మరోసారి భయపెడుతోంది. కరోనా సోకిన ఓ బాలికకు మాట పడిపోవడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది. ఎలా జరిగింది. ప్రస్తుతం ఆ బాలిక పరిస్థితి ఎలా ఉందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.
కరోనా మహమ్మారి. 2019 లో తొలిసారి వెలుగులోకి వచ్చిన ఈ వైరస్.. ప్రపంచం మొత్తాన్ని అతలాకుతలం చేసింది. కరోనాకు పుట్టినిల్లుగా భావిస్తున్న చైనా నుంచే ఈ వైరస్ వ్యాప్తి చెందిందని అనేక ప్రపంచ దేశాలు, సంస్థలు ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పాయి. అయినా ఈ ఆరోపణలను చైనా ఖండిస్తూనే వస్తోంది. మరోవైపు.. కరోనా మహమ్మారి వచ్చి కోలుకున్న తర్వాత కూడా ఎన్నో ఆరోగ్య సమస్యలు బాధితులను వెంటాడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే కొంతమంది కొవిడ్ సోకి చనిపోగా.. మరికొందరు కొవిడ్ అనంతర సమస్యలతో మృతి చెందిన వారు కూడా ఉన్నారు. ఇక కరోనా సోకి తగ్గిన తర్వాత వచ్చే కొన్ని వ్యాధులు దీర్ఘకాలికంగా ఉంటాయని పలు సంఘటనల ద్వారా తెలుస్తోంది. కరోనా సోకిన ఓ 15 ఏళ్ల బాలికకు గొంతు పోయిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రంలో ఈ సంఘటన జరిగింది. కొవిడ్ సోకడం వల్ల 15 ఏళ్ల బాలికకు మాట పడిపోయింది. ఈ ఘటన వెలుగు చూడటం స్థానికంగానే కాకుండా యావత్ ప్రపంచాన్ని ఒక్కసారిగా భయభ్రాంతులకు గురి చేసింది. కొవిడ్‌కు కారణమైన సార్స్‌కోవ్ 2 వైరస్.. మానవుల నాడీ మండలాన్ని దెబ్బ తీస్తుందని చెప్పడానికి ఇదే సంకేతమని మసాచుసెట్స్ కన్ను, చెవి ఆస్పత్రి డాక్టర్లు వెల్లడించారు.
మసాచుసెట్స్‌కు చెందిన ఓ 15 ఏళ్ల బాలికకు గతంలో కొవిడ్ వైరస్ సోకింది. అయితే కొన్ని రోజులపాటు ఇంట్లోనే చికిత్స తీసుకున్నా ఆ బాలికకు వైరస్ తగ్గలేదు. దీంతో 13 వారాల తర్వాత శ్వాస కోశ సమస్యలతో ఆస్పత్రిలో చేరింది. దీంతో ఆ బాలికను పరీక్షించిన డాక్టర్లు సంచలన విషయాన్ని కనుగొన్నారు. ఆమెకు వివిధ టెస్టులు నిర్వహించిన డాక్టర్లు ఆ బాలిక స్వరపేటికలో రెండు స్వర తంత్రులూ నిస్తేజమై గొంతు సంబంధ పక్షవాతం వచ్చినట్లు కనుగొన్నారు. ఈ ఘటన డాక్టర్లనే ఆశ్చర్యపరిచింది. దీంతో ఆ బాలిక గొంతుకు డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. గొంతుకు రంధ్రం చేసి ఒక గొట్టాన్ని ఏర్పాటు చేసి ఊపిరి ఆడేటట్లు చేశారు. ఇలా గొంతులో గొట్టం ద్వారా శ్వాస తీసుకోవలసిన పరిస్థితి 13 నెలలపాటు కొనసాగిందని డాక్టర్లు వెల్లడించారు.

# మనదే తప్పు



పాకిస్థాన్‌లో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఇక మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం అవినీతి ఆరోపణలతో జైలు శిక్ష అనుభవిస్తుండగా.. మరో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ ఎన్నికల శంఖారావాన్ని మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే గత ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంపై నవాజ్ షరీఫ్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇమ్రాన్ సర్కార్ అనుసరించిన విధానాల కారణంగానే ప్రస్తుతం ప్రపంచ దేశాలు, సంస్థల ముందు పాకిస్థాన్ అడుక్కుతింటోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
ఆర్థిక సంక్షోభంతో దాయాది దేశం పాకిస్థాన్ పతనం అంచున నిలిచింది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోవడంతో అడుక్కుతినే పరిస్థితికి వచ్చింది. అప్పు కోసం ప్రపంచ దేశాలను, ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ – ఐఎంఎఫ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. ఇక పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. అయితే ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేందుకు పాక్ ప్రభుత్వం ప్రజలపై భారీగా పన్నులను పెంచేసింది. విద్యుత్, గ్యాస్, ఇంధన ధరలను భారీగా పెంచింది. ఇక గత కొన్ని సంవత్సరాలుగా లండన్ వెళ్లిన పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్.. ఎన్నికల వేళ మళ్లీ స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ క్రమంలోనే తోషఖానా కేసులో దోషిగా తేలి మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితం అనుభవిస్తుండటం తో ఎన్నికల ప్రచారంలో నవాజ్ షరీఫ్ దూసుకెళ్తున్నారు. మరోసారి పాక్ ప్రధాని పదవిని దక్కించుకోవాలని అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్‌ను ఉద్దేశించి నవాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభానికి భారత్, అమెరికా కారణం కాదని.. పాకిస్థాన్ ప్రభుత్వమే కారణమని తెలిపారు. పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ నవాజ్ షరీఫ్ ఈ వాఖ్యలు చేశారు. గతంలో 1993, 1999, 2017 లో పాకిస్థాన్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ పనిచేశారు. ప్రస్తుతం మరోసారి ప్రధాని కావాలని ఎన్నికల బరిలోకి దిగారు. ఇవాళ పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితికి భారత్, అమెరికా, ఆఫ్ఘనిస్తాన్ కారణం కాదని నవాజ్ షరీఫ్ పేర్కొన్నారు. వాస్తవానికి పాక్‌ను పాకిస్థాన్ తగలబెట్టుకుందని తెలిపారు. 2018 లో పాక్ సైన్యం రిగ్గించే చేయడం ద్వారా పాకిస్థాన్‌లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సంచలన ఆరోపణలు చేశారు. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం వల్లే పాకిస్థాన్ ప్రజలకు కష్టాలు వచ్చాయని.. అదే ఆర్థిక పతనానికి కారణం అయిందని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించారు. ఇక పాక్ సైన్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘించినప్పటికీ చట్టబద్ధత కల్పిస్తారని పాకిస్థాన్ న్యాయవ్యవస్థ పైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరోవైపు.. భారత్‌తో తాను మెరుగైన సంబంధాలను మెరుగుపరుచు కోవాలని అనుకున్నట్లు.. ఇటీవల నవాజ్ షరీఫ్ తెలిపారు. 1999 కార్గిల్ యుద్ధం తనకు తెలియకుండా జరిగిందని నవాజ్ వ్యాఖ్యానించడం ఇరు దేశాల మధ్యే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయా ంశంగా మారింది. తాను పాక్ ప్రధానిగా ఉన్న హాయాంలోనే ఇద్దరు భారత ప్రధానులు అటల్ బిహారీ వాజ్‌పేయ్, నరేంద్ర మోదీలు పాకిస్తాన్ సందర్శించిన విషయాన్ని నవాజ్ షరీఫ్ ఇటీవల గుర్తు చేశారు.

# వీసాల రెన్యూవల్ ఇక నుంచి అమెరికాలోనే!

హెచ్1 బీ వీసాదారులకు అమెరికా గుడ్‌న్యూస్ చెప్పింది. ఇక నుంచి హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం.. వీసాదారులు తమ స్వదేశానికో లేక విదేశాలకో వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి అమెరికాలోనే హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్‌కు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. వివిధ దేశాల నుంచి అమెరికాలో పని చేసేందుకు వెళ్లిన వారు హెచ్? 1బీ వీసాలతో అక్కడ నివసిస్తారు. అయితే ఈ హెచ్ 1 బీ వీసాలు 3 ఏళ్ల కాలవ్యవధికి అందిస్తారు. ఆ 3 ఏళ్ల తర్వాత వాటిని మళ్లీ రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసుకునేందుకు ఇప్పటివరకు వీసాదారులు చాలా కష్టాలు పడాల్సి వచ్చేది. ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం వారి స్వదేశానికో లేక ఇతర విదేశాలకో వెళ్లి రెన్యూవల్ చేసుకునే వారు. అయితే ఇక నుంచి అలాంటి ప్రక్రియకు చెక్ పెడుతున్నట్లు అమెరికా తెలిపింది. అమెరికాలో పనిచేస్తున్న హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలోనే వాటిని రెన్యూవల్ చేసుకునేలా కొత్త నిర్ణయాన్ని ప్రకటించింది. ఇక నుంచి హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అమెరికా చర్యలు చేపట్టింది. వీసా నిబంధనల్లో తాజాగా మార్పులు చేసింది. అమెరికాలోనే ఈ వీసాలను రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా 20 వేల హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసే ప్రక్రియకు అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే వచ్చే ఏడాది జనవరిలో ఈ ప్రక్రియను అమలులోకి తీసుకు వచ్చేందుకు అమెరికా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్కు సంబంధించి ప్రస్తుతానికి విధివిధానాలపై ఎలాంటి స్పష్టత లేదని బ్లూమ్ బర్గ్ లా వెల్లడించింది. ఎవరు అర్హులనే విషయం ఫెడరల్ రిజిస్టర్ నోటీసు విడుదలయ్యాకే తెలుస్తుందని పేర్కొంది. అయితే ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ ప్రక్రియకు సంబంధించి వైట్ హౌస్ అధికారులు తాజాగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలోనే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం వీసాదారులు ఒక్క మెయిల్ చేస్తే సరిపోతుందని సూచించారు. భారత్‌లో హెచ్ 1బీ వీసాల కోసం చాలా మంది ఎదురు చూస్తూ ఉంటారని.. వాటి కోసం భారతీయులు నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని.. ఈ నవంబరులో అమెరికా విదేశాంగ శాఖ ఉప మంత్రి జూలీ స్టఫ్ట్ పేర్కొన్నారు. భారతీయులకు త్వరగా వీసాలు పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ పైలట్ కార్యక్రమంతో భారతీయులే ఎక్కువగా లబ్ధిపొందు తారని అమెరికా అధికారులు వివరించారు. గతంలో వీసా రెన్యూవల్ చేసుకునేందుకు హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా దాటి వెళ్లాల్సి వచ్చేది. సాధారణంగా ఈ హెచ్ 1 బీ వీసాల గడువు మూడేళ్లు ఉంటుంది. దాన్ని మరో మూడేళ్లు పొడిగించుకోవడానికి హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా నుంచి స్వదేశం తిరిగిరావడమో లేక మరేదైనా దేశానికి వెళ్లి రెన్యూవల్ చేసుకోవడమే చేసుకోవాల్సి ఉండేది. గత జూన్ నెలలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించినపుడు ఈ వీసా రెన్యూవల్ కష్టాలను తప్పించేందుకు డొమెస్టిక్ రెన్యూవల్ పద్ధతిని తీసుకొస్తామని అమెరికా హామీ ఇచ్చింది. దానిలో భాగంగానే తాజాగా ఈ పైలట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

# సోదరుడికి కిడ్నీ దానం చేసిన మహిళ..

ఆపదలో ఉన్న తన సోదరుడిని కాపాడటమే ఆ మహిళ చేసిన అతి పెద్ద తప్పు అయింది. కిడ్నీ పాడై అనారోగ్యంతో కొట్టు మిట్టాడుతున్న తన సోదరుడికి కిడ్నీ ఇచ్చి ఆదుకుంది అతని సోదరి. అయితే ఇదే ఆమె కాపురాన్ని కూల్చింది. తన సోదరుడికి కిడ్నీ ఇచ్చినట్లు చెప్పడంతో ఆ మహిళ భర్త విడాకులు ఇచ్చేశాడు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అయితే తన భర్త వాట్సాప్‌లోనే ట్రిపుల్ తలాక్ చెప్పడంతో ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఉత్తరప్రదేశ్‌లోని బైరియాహిలో ఓ మహిళ నివసిస్తోంది. ఆ మహిళ సోదరుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే అతనికి ఒక కిడ్నీ పూర్తిగా పాడైంది. అయితే ఆ వ్యక్తికి వెంటనే కిడ్నీ మార్పిడి చేయాలని డాక్టర్లు సూచించారు. ఆ వ్యక్తికి కిడ్నీ కొనేంత ఆర్థిక స్తోమత లేదు. పైగా కిడ్నీ ఇచ్చేవారు కూడా ఎవరూ దొరకలేదు. దీంతో ఆ బాధితుడి సోదరి తన కిడ్నీని ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. సోదరుడి బాధలు చూడలేక తన కిడ్నీ దానం చేయాలని నిర్ణయించుకుంది. దీంతో డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. ఆ మహిళ కిడ్నీని తీసి.. ఆమె సోదరుడికి విజయవంతంగా అమర్చారు. సక్సెస్‌ఫుల్‌గా ఆపరేషన్ పూర్తి కాగా.. ప్రస్తుతం ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అయితే ఈ ఆపరేషన్ తర్వాతే అసలు ఘటన జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన సోదరుడికి కిడ్నీ దానం చేసినట్లు ఆ మహిళ.. సౌదీ అరేబియాలో పని చేస్తున్న తన భర్తకు వెల్లడించింది. ఆ విషయం విన్న మహిళ భర్త తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. ఫోన్‌లోనే తన భార్యను దూషించాడు. అనంతరం ఆ వ్యక్తి అంతటితో ఆగకుండా ఏకంగా వాట్సాప్ ద్వారా ఆ మహిళకు ట్రిపుల్ తలాక్ చెప్తూ విడాకులు ఇచ్చేశాడు. ఆ వ్యక్తి ప్రశంసించడం పోయి తిట్టడంతో ఆ మహిళ షాక్ అయింది. తనకు తన భర్త సౌదీ అరేబియా నుంచి వాట్సాప్‌లో ట్రిపుల్ తలాక్ చెప్పడంతో సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# విశేషంగా





మహేశ్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తోన్న 'వారణాసి' 2027 ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది. అంటే ఇంకా సంవత్సరం పైగా ఉంది. ఈ సినిమా ప్రస్తుతం జార్జియాలో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ యేడాది డిసెంబర్ లోగా 'వారణాసి' షూటింగ్ పార్ట్ పూర్తవుతుందని తెలుస్తోంది. తరువాత ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ తో సాగుతుంది. మరి మహేశ్ బాబు తరువాత ఏ సినిమాలో నటించడానికి అంగీకరించారు అన్న అంశంపై ఫ్యాన్స్ తో పాటు సినీ లవర్స్ సైతం చర్చించుకుంటున్నారు. మహేశ్ తో సినిమా రూపొందించడానికి తెలుగు దర్శకులతో పాటు పలువురు పరభాషా డైరెక్టర్స్ సైతం ఆసక్తిగా ఉన్నారు. అయితే మహేశ్ మాత్రం మన తెలుగు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఓ వార్త విశేషంగా వినిపిస్తోంది. సందీప్ తెలుగువారైనా బాలీవుడ్ లోనూ తన సత్తా చాటుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి 'స్పిరిట్' అనే మూవీని రూపొందిస్తున్నారు. ఆ సినిమా కూడా వచ్చే యేడాది వెలుగు చూడనుంది. ఈ నేపథ్యంలో ఇటు మహేశ్, అటు సందీప్ ఇద్దరూ ఫ్రీ అవుతారు కాబట్టి వారి కాంబినేషన్ లోనే సినిమా ఉంటుందని పరిశీలకులు చెబుతున్నారు. మహేశ్ తో సందీప్ సినిమా అనగానే ఫ్యాన్స్ లోనూ అమితాసక్తి కలుగుతోంది.

# లోక 2 సీక్వెల్..



గతేడాది మలయాళ చిత్రసీమలో సంచలన విజయాన్ని నమోదు చేసిన చిత్రం 'లోక చాప్టర్ 1: చంద్ర'. 'లోక' సినిమాటిక్ యూనివర్స్‌లో తొలి చిత్రంగా వచ్చిన ఈ ఫాంటసీ సూపర్ ఉమెన్ డ్రామా, విడుదలైన తొలి రోజే పాజిటివ్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించింది. వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ చిత్రానికి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. కల్యాణి ప్రియదర్శన్ 'చంద్ర' పాత్రలో మెరిసింది. నస్లెన్, టొవినో థామస్, సౌబిన్ షాహిర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. విడుదలైన మూడు రోజుల్లోనే మలయాళంలో రూ.42 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.300 కోట్ల మార్క్‌ను అందుకుని మలయాళ ఇండస్ట్రీలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇండియాలో తొలి సూపర్ ఉమెన్ కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సినిమా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు భావోద్వేగాలను సమతూకంగా చూపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'చంద్ర' పాత్రలో కల్యాణి ప్రియదర్శన్ చూపించిన యాక్షన్, ఎమోషన్, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు ప్రధాన బలం అయ్యాయి. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న కల్యాణి ఈ చిత్ర సీక్వెల్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ' లోక 2 ' స్క్రిప్ట్ పనులు కొనసాగుతున్నాయని, సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. తాను కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమై మళ్లీ 'చంద్ర' పాత్రనే పోషిస్తున్నానని స్పష్టం చేసింది.

# మళ్లీ తెరపైకి



ఒకప్పుడు తమ నటనతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన నటుడు శివాజీ, లయల జోడీ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై సందడి చేయబోతోంది. వీరిద్దరూ ప్రధాన పాత్రలలో నటిస్తున్న కొత్త చిత్రం 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'. ఈ సినిమా మార్చి 6న థియేటర్లలో విడుదల కానున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. కుటుంబం, పరిస్థితులు, నేరం, ఇన్వెస్టిగేషన్ అనే అంశాలతో సినిమా గ్రిప్పింగ్‌గా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఆద్యంతం వినోదంతో పాటు ఉత్కంఠను కూడా పంచేలా ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది. ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే, నటుడు శివాజీనే స్వయంగా నిర్మాతగా వ్యవహరించడం. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయనే ఈ చిత్రాన్ని నిర్మించారు. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అలీ, ధన్‌రాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రంజిన్ రాజ్ సంగీతం అందిస్తున్నారు. చాలా ఏళ్ల తర్వాత శివాజీ–లయల కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

# మాస్ వార్నింగ్




టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ కెరీర్ ప్రారంభం నుంచీ వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. యూత్ లో మంచి ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్నారు. ఓవైపు హీరోగా నటిస్తూనే, మరోవైపు డైరెక్షన్ కూడా చేస్తున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో ప్రస్తుతం 'కల్ట్' అనే సినిమా తెరకెక్కుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ అందించారు

విశ్వక్ సేన్ ఇంతకముందు తాను హీరోగా నటిస్తూ 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. ఈ క్రమంలో గతేడాది 'కల్ట్' మూవీని అనౌన్స్ చేశారు. గ్రాండ్ గా టైటిల్ పోస్టర్ లాంచ్ చేశారు. దీన్ని తెలుగు, హిందీతో పాటుగా ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లోనూ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఈ చిత్రానికి సంబంధించి ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. ఉన్నట్టుండి ఈ మూవీ టీజర్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

'కల్ట్' మూవీ టీజర్‌ను 2026 ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు విశ్వక్ సేన్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "వార్నింగ్: మోస్ట్ వైలెన్స్ జరగబోతోంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి టీజర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. 'కల్ట్' అనేది ఇండియన్ సినిమాలో తీవ్రమైన హింసతో కూడిన ఫస్ట్ స్లాషర్ అని, ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ను షేర్ చేసుకున్నారు.

'కల్ట్' టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో విశ్వక్ సేన్ సూటు బూటు వేసుకొని, స్టైల్ గా సిగరెట్ తాగుతూ.. చేతిలో ఒక పెద్ద గొడ్డలి పట్టుకొని కనిపిస్తున్నాడు. ఏరులై పారుతున్న రక్తాన్ని చూస్తుంటే, ఇందులో హింస ఏ రేంజ్ లో ఉంటుందో అర్థమవుతోంది. అందుకేనేమో "ఇది బొమ్మ కాదు. జోక్ కాదు. పిల్లల కోసం అసలే కాదు" అని విశ్వక్ సేన్ హెచ్చరిస్తున్నాడు. అది ఎలాంటి కల్ట్ కంటెంట్ అనేది టీజర్ వచ్చిన తర్వాత అందరికీ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# ఎమోషనల్



మూవీ మొఘల్ డి.రామానాయుడు మనవడిగా సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చి ' బాహుబలి : ది బిగినింగ్', 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' చిత్రాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు రానా దగ్గుబాటి . 'బాహుబలి' సిరీస్‌లో పోషించిన 'భల్లాలదేవ' పాత్రతో రానా భారీ క్రేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఆ పాత్ర కోసం ఆయన శారీరకంగా పడిన కష్టం, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ గురించి అప్పట్లో విస్తృతంగా చర్చ జరిగింది. అందులో విలన్‌గా నటించినప్పటికీ హీరోకి ఏమాత్రం తగ్గకుండా తనదైన ముద్ర వేసిన రానా, ఆ తర్వాతి కాలంలో అనేక విభిన్న పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగారు. అయితే 'బాహుబలి' విజయానంతరం ఆయన వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు మాత్రం అభిమానులను షాక్‌కు గురి చేశాయి. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రానా తన అనారోగ్య సమస్యల గురించి మనసు విప్పి మాట్లాడారు. కిడ్నీ సమస్యలు తీవ్రరూపం దాల్చడంతో శస్త్రచికిత్స కోసం అమెరికా వెళ్లాల్సి వచ్చిందని. ఆ సమయంలో తన ముందున్న ఏకైక లక్ష్యం 'బతకడం' మాత్రమేనని, సినిమా కెరీర్ లేదా ఇమేజ్ గురించి ఆలోచించే స్థితిలో తాను లేనని పేర్కొన్నారు. దాదాపు ఏడాది పాటు చికిత్స తీసుకున్నాక భారత్‌కు తిరిగి వచ్చేటప్పుడు తన శరీరంలో వచ్చిన మార్పులు చూసి తానే ఆశ్చర్యపోయానని తెలిపారు. అద్దంలో చూసుకుంటే తనను తాను గుర్తుపట్టలేనంతగా కృశించిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్య సమయంలో తన మానసిక స్థితి కూడా పూర్తిగా మారిపోయిందని రానా వెల్లడించారు. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ గురించి చేసిన వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అనారోగ్య సమయంలో వరుణ్ తనను పరామర్శించడానికి వచ్చాడని గుర్తుచేసుకున్న రానా, "అతడిని చూస్తుంటే పాత రానా కనిపించినట్లు అనిపించింది. నేను ఉండాల్సిన రూపంలో అతడు ఉన్నాడు. నా కథలన్నీ అతడికే ఇచ్చేయాలా? అని కూడా ఒక క్షణం అనిపించింది" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తనలో వచ్చిన మార్పును వరుణ్‌లో చూసుకున్నానని ఆయన చెప్పిన మాటలు అభిమానులను కదిలించాయి.అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వస్తున్న సమయంలో ఓ ఇమిగ్రేషన్ అధికారి తనను 'కింగ్ భల్లాలదేవ' అని పిలవడం తనకు మళ్లీ ఆ పాతరోజుల్ని గుర్తు చేసిందని రానా ఆనందంగా వివరించారు. అనారోగ్య పోరాటం తనలో మానసిక దృఢత్వాన్ని పెంచిందని, ఆరోగ్యం కంటే గొప్పది ఏదీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రానా నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా బిజీగా ఉన్నారు. వివిధ చిత్రాల్లో అతిథి పాత్రలు పోషిస్తూ, కొత్త ప్రాజెక్టులతో ముందుకు సాగుతున్నారు.

# ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా

'రెక్కీ', 'విరాటపాలెం' మేకర్స్ నుంచి రాబోతోన్న మరో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ ' డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు '. 'కనబడుటలేదు' అనేది దీనికి ట్యాగ్ లైన్. ఇందులో రాజీవ్ కనకాల, ఉదయభాను, వాసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో నటించారు. గాయత్రి భార్గవి, హిమ బిందు ఇతర పాత్రలు పోషించారు. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సౌత్ ఇండియా స్క్రీన్స్ బ్యానర్ మీద కె.వి. శ్రీరామ్ నిర్మించారు. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. 'అమ్మికి ఏమైందో అని భయంగా ఉంది రమేషా' అనే డైలాగ్‌తో ప్రారంభమైన 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తించేలా సాగింది. జాబ్ కోసం హైదరాబాద్ వచ్చిన స్వాతి అనే అమ్మాయి మిస్సవ్వడం, ఆమెను వెతకడానికి పోలీసులు రంగంలోకి దిగడం, ఇన్వెస్టిగేషన్ సాగే క్రమంలో ఎదురయ్యే ట్విస్టులు, మిస్సయిన కూతురి కోసం ఓ తండ్రి పడే వేదన.. ఈ ట్రైలర్ లో చూపించారు. ఓవైపు తండ్రీకూతుళ్ల మధ్య ప్రేమను ఆవిష్కరిస్తూనే.. మరోవైపు ఇన్వెస్టిగేటివ్ ఎలా సాగిందనేది ఉత్కంఠభరితంగా చూపించారు.

'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' సినిమాలో రాజీవ్ కనకాల, వాసంతిక తండ్రీకూతురుగా కనిపించారు. రెబెకా జోసెఫ్ అనే పవర్ ఫుల్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పాత్రలో యాంకర్ ఉదయ భాను నటించింది. 'కళ్ల ముందే ఏదో ఉంది.. కానీ ఏదో మిస్ అవుతున్నాను.. ఏం మిస్ అవుతున్నాను' అంటూ ఆమె చెప్పే డైలాగ్స్‌తో సినిమాలో చాలానే ట్విస్టులు ఉన్నాయని అర్థమవుతోంది. అసలు స్వాతి ఎలా మిస్ అయింది? దీని వెనుకున్నది ఎవరు? హాస్టల్‌లో స్నేహితులు కారణమా? ఆఫీసులో కొలీగ్స్ కారణమా? ఈ కేసులో తండ్రి పాత్ర ఏంటి? అనే పలు రకాల ప్రశ్నల్ని లేవనెత్తేలా ఈ ట్రైలర్‌ను కట్ చేశారు.



# ఎంటర్‌టైనర్‌గా

జెట్ అండ్ జెట్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ' మిరాకిల్ ' మూవీ టాలీవుడ్‌లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'సత్య గ్యాంగ్', 'ఫైటర్ శివ' చిత్రాలతో దర్శకుడిగా తనదైన ముద్ర వేసుకున్న ప్రభాస్ నిమ్మల ఈ ప్రాజెక్ట్‌తో మరో కమర్షియల్ హిట్ లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తుండగా, సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 16న విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.ఈ మూవీ ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతుండగా, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ్ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. జనార్దన్, యోగి కాత్రే, విజయ్ సూర్య, ఇంతియాజ్, సాయిబాబా, దిల్ రమేష్, ఝాన్సీ, సూర్యనారాయణ, శ్రీధర్, శ్రీకాంత్, శివ, ఆమని, హైమావతి, నవ్య (అమ్ము), సమీర్ దత్తా, అనుశ్రీ, బెజవాడ మస్తాన్, ఆర్. కుమార్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే, సురేందర్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, విశ్వనాథ్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. రాంబాబు గోసాల సాహిత్యం అందిస్తుండగా, శ్రీను ఫైట్స్‌ను డిజైన్ చేస్తున్నారు. కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం అన్నీ ప్రభాస్ నిమ్మలే నిర్వహించడం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

ఇప్పటికే రెండు షెడ్యూల్స్ విజయవంతంగా పూర్తి చేసుకున్న 'మిరాకిల్' టీమ్ మూడో షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. ఇదే సమయంలో హీరోయిన్ హెబ్బా పటేల్ ఈ ప్రాజెక్ట్‌లో చేరడం సినిమాపై మరింత హైప్‌ను పెంచింది. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రలో ఆమె కనిపించబోతున్నట్లు యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఫిబ్రవరి 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగే మూడో షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొననుందని మేకర్స్ తెలిపారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల ఈ చిత్రాన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు స్ట్రాంగ్ యాక్షన్ బ్లాక్స్‌తో రూపొందిస్తున్నారని నిర్మాతలు వెల్లడించారు. హెబ్బా పటేల్ గ్లామర్, శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు, హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు 'మిరాకిల్' చిత్రానికి హైలైట్స్‌గా నిలుస్తాయని పేర్కొన్నారు. టైటిల్‌కు తగ్గట్టే ప్రేక్షకులకు ఒక మాస్ ఎంటర్టైనింగ్ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో చిత్రాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.